దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్యప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

జన్మదిన శుభాకాంక్షలు



ఆత్మీయ మిత్రులు "కట్టుబడి ఖలీల్" కు
హార్దిక, హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు..
మిత్రబృందం,
గోనెగండ్ల, కర్నూలు (జిల్లా)

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 153 | ది. 19-8-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 153 | Date : 19-8-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |

## భారతీయ సినిమా నిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

– ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

- జాతీయ ఫిల్మ్ అవార్డ్స్ గ్రహీతలకు సన్మానం....



**హైదరాబాద్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతనందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# రూ.904 కోట్లతో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల పనులు

- అమరావతిలోని కీలక ప్రాజెక్టులకు ఎస్పీవీ
- మంగళగిరిలో 'గోల్డ్ క్లస్టర్' కోసం భూ సమీకరణ
- సీఆర్డీఏ అథారిటీలో 9 ప్రతిపాదనలకు ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ ఆమోదించింది. మంగళగిరి లోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్‌లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

**ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం...** రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కొన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్థిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# మరికొన్ని గంటల్లో భారీ వర్షం

- తీరాన్ని దాటనున్న వాయుగుండం... ఏపీకి వర్ష సూచన
- బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం
- ఉదయానికి వాయుగుండంగా మారే అవకాశం
- దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే సూచన
- కోస్తాంధ్రలో పలుచోట్ల భారీ వర్షాలకు ఛాన్స్
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని హెచ్చరిక



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం మరింత బలపడి కోస్తాంధ్ర వైపు దూసుకొస్తోంది. ఇది మంగళవారం ఉదయానికి వాయుగుండంగా మారి దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ చేశారు. వాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. పరిస్థితులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్నందున, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లరాదని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ వాయుగుండం కారణంగా మంగళవారం కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో చెదురుమ దురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అం చనా వేస్తోంది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఇప్పటికే అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా మారేడుమిల్లిలో అత్యధికంగా 73 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, మన్యం జిల్లా గుల్లసీతారామపురంలో 66 మి.మీ, శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో 60.2 మి.మీ, అల్లూరి జిల్లా కొత్తూరులో 59.5 మి.మీ చొప్పున వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు.

## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్...

# మద్దతిస్తారా?

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి
- ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్
- బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేపథ్యంలో జగన్ నిర్ణయంపై ఉత్కంఠ



**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహక రించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## నిర్మలా సీతారామన్ తో మంత్రి లోకేష్ భేటీ



**న్యూఢిల్లీ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదారంగా అర్థిక సాయం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల పురోగతిని వివరించిన లోకేష్...ఎపిలో కొత్త ప్రాజెక్టులకు సహకారం అందించాల్సిందిగా నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తిచేశారు.

## చంద్రబాబుకు బీజేపీ వరుస షాక్ లు..! అప్పుడే మొదలుపెట్టేశారా ?



**విజయవాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఏపీలో కూటమి సర్కార్ తొలి ఏడాది పాలన తర్వాత మ్యానిఫెస్టోలో సంక్షేమ పథకాల అమల్లో వెనుకబడ్డారన్న విమర్శలు వచ్చాయి. దీంతో చంద్రబాబు హడావిడిగా సూపర్ సిక్స్ పథకాల అమలులో వేగం పెంచారు.దీంతో పాటు ఇతర పథకాలపైనా చర్చిస్తున్నారు. ఇలాంటి సమయంలో ఎన్డీయే కూటమిలో భాగస్వామి అయిన బీజేపీ నేతలు ఆయనపై పరోక్షంగా విమర్శలు మొదలుపెట్టేశారు. ఏపీతో పాటు తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు కూడా ఈ దాడిలో ముందున్నారు. ఎటంతసేపూ అభివృద్ధి గురించి ఆలోచిస్తూ సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్న ముద్రను చెరిపేసుకునేందుకు సీఎం చంద్రబాబు ఈసారి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇప్పుడు సూపర్ సిక్స్ లో రెండు మినహా మిగిలిన పథకాలను తాజాగా అమలు చేసేశారు. దీంతో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందంటూ సంతోషంగా చెప్పుకుంటున్నారు. అయితే ఈ పథకాల్లో అన్నదాత సుఖీభవ ఎలాగో కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ లో లింక్ కలిగి ఉంది. కానీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం మాత్రం కేంద్రంతో సంబంధం లేదు. అలాగే తల్లికి వందనం కూడా పూర్తిగా రాష్ట్ర పథకమే. కానీ ఏపీ, తెలంగాణకు చెందిన బీజేపీ నేతలు లంకా దినకర్ (20 సూత్రాల అమలు పథకం ఛైర్మన్), కొంపెల్ల మాధవీలత (హైదరాబాద్ బీజేపీ నాయకురాలు) పరోక్షంగా ఉచిత పథకాలపై చర్చను సడన్ గా తెరపైకి తెచ్చారు. ముందుగా మాధవీలత ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలకు ఉపయోగం ఏంటని, వారు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. వారికి కావాల్సిన ఉపాధి, ఉద్యోగాలు కల్పించాల్సింది పోయి ఈ ఉచిత ప్రయాణాలేంటని ఆమె చిరుబుర్రులాడారు. ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారనుకున్నా అక్కడ పథకం మొదలై చాలా కాలమైంది.

## లంచానికి ఆశపడి భారీ మూల్యం చెల్లించుకోనున్న జిల్లా వైద్యాధికారి

- రూ.30,000 లంచం తీసుకున్నట్లు ఎసిబి ప్రత్యేక కోర్టు నిర్ధారణ
- తక్షణమే పెన్షన్, గ్రాట్యుటీ చెల్లింపులు నిలిపివేయాలని మంత్రి ఆదేశం

**అమరావతి,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** గతంలో కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి(డిఎంహెచ్ ఓ)గా పనిచేస్తూ రూ.30,000 లంచానికి ఆశపడిన ఒక డాక్టరుకు నేడు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. 2017లో ఆ అధికారి ఒక ప్రైవేట్ ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ సేవల కొనసాగింపునకు( రెన్యువల్) లంచం అడిగినట్లు సమాచారం అందడంతో అవినీతి నిరోధక శాఖ(ఎసిబి) అధికారులు వలపన్ని రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ విషయంలో ఎసిబి 2019లో నమోదు చేసిన కేసుపై విచారణ చేపట్టిన కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం గత నెల ఇచ్చిన తీర్పులో సదరు వైద్యాధికారి లంచం తీసుకున్నట్లు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో 2020లో పదవీ విరమణ చేసిన సదరు అధికారికి నియమాల ప్రకారం పింఛను మరియు గ్రాట్యుటీ చెల్లింపులను తక్షణమే నిలిపివేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారంనాడు ఆదేశాలిచ్చారు. ముడుపుల ఆరోపణలో న్యాయస్థానంలో విచారణ ఎదుర్కొంటున్న ఆ అధికారి 2020లో పదవీ విరమణ చేశారు. నియమాల ప్రకారం ఆ అధికారికి పింఛను మొత్తంలో 75 శాతాన్ని ప్రభుత్వం చెల్లిస్తోంది. వైద్యారోగ్య శాఖా మంత్రి నేటి ఆదేశాలతో ఈ నెల నుంచి పెన్షన్ చెల్లింపును నిలిపి వేస్తారు. ఆంధ్రప్రదేశ్ సవరించిన పెన్షన్ నిబంధనలు,1980 ప్రకారం ముడుపుల కేసుల్లో దోషులుగా నిర్ధారణ అయిన వారికి పింఛను, గ్రాట్యుటీ చెల్లింపులు చేయబడవు. 2020లో నమోదైన ఈ కేసులో సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారిని గత నెలలో దోషిగా నిర్ధారించి ఒక ఏడాది పాటు కఠిన కారాగార శిక్షను, రూ.10,000 జరిమానాను, కర్నూలు ఎసిబి ప్రత్యేక న్యాయస్థానం విధించింది. ప్రస్తుత నియమాల ప్రకారం 62 ఏళ్లకు పదవీ విరమణ చేసిన డిఎంహెచ్‌ఓలకు జీవితకాలం నెలకు సుమారు రూ.1,00,000కు పైగా పెన్షన్ పొందే అవకాశముంది. దీంతోపాటు సుమారు రూ.20 లక్షలు గ్రాట్యుటీ అందుతుంది. రూ.30,000 లంచానికి ఆశపడిన సదరు కర్నూలు జిల్లా వైద్యారోగ్య అధికారి ఈ మొత్తాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురైంది.

# రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ ప్రారంభం

- 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు అమలు
- కొత్త వారిని ప్రోత్సహించేలా పాదర్శకంగా కొత్త బార్ పాలసీ
- నిషాంత్ కుమార్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్



**విజయవాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మూడేళ్ల కాలపరిమితో రాష్ట్రంలో నూతన బార్ పాలసీని అమలు చేయనున్నట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ తెలిపారు.. సోమవారం గుంటూరు జిల్లా మంగళగిరి ఐహెచ్ సీ భవన్ లో గల ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తో కలిసి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 275 ద్వారా ఈ నెల 13 న నూతన మద్యం పాలసీ విడుదల చేసిందన్నారు. సెప్టెంబర్ 1, 2025 నుంచి మద్యం పాలసీపై రాష్ట్రంలో కొత్త విధానం అమల్లోకి వస్తుందన్నారు. 1 సెప్టెంబర్, 2025 నుంచి 31 ఆగస్టు, 2028 వరకు ఈ విధానం వచ్చే మూడేళ్ల పాటు రాష్ట్రంలో అమలులో ఉంటుందన్నారు. గతంలో వేలం వేయడం ద్వారా బార్లను కేటాయించగా, ఇప్పుడు లాటరీ పద్ధతిని అమలు చేస్తున్నామన్నారు. దీనికోసం 840 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కొత్త విధానంలో ఉదయం 10 నుంచి రాత్రి 12 గంటల వరకు బార్లు తెరిచి ఉంటాయన్నారు. ప్రస్తుత పాలసీ ప్రకారం రాత్రి 11 గంటల వరకు మాత్రమే బార్లు తెరిచి ఉండేవన్నారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ. 35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ. 55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ. 75 లక్షల చొప్పున బార్ల లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం లైసెన్స్ ఫీజు అన్ని కేటగిరీలకు పెరుగుతుందన్నారు. గీత కార్మికుల కులాల కోసం 10 శాతం బార్లను రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ చేసిందన్నారు. వీటికి సాధారణ బార్ ల లైసెన్సు రుసుముల్లో 50 శాతం తక్కువగా రుసుముగా ఉండనుందన్నారు. అన్ని బార్లను లాటరీ పద్ధతిన జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తీయడం జరుగుతుందన్నారు. గతంలో బార్ లైసెన్స్ పొందాలంటే రెస్టారెంట్ లైసెన్స్ ముందే ఉండాల్సి ఉండేదన్నారు. ఈ సారి ఈ నిబంధనను సడలించడం జరిగిందన్నారు. 15 రోజుల్లో రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్నిప్రభుత్వం కల్పించింది కాని కొన్ని సందర్భాల్లో ఇంకో 15 రోజుల్లోగా రెస్టారెంట్ ఏర్పాటు చేసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతి ఏడాది 10 శాతం ఫీజు పెంచుతామన్నారు. గతంలో ఒకేసారి ఆగస్ట్ లోపు లైసెన్స్ ఫీజు కట్టాల్సి ఉండేదన్నారు. ఈసారి 6 సార్లుగా చెల్లింపులు చేయవచ్చున్నారు. ఇవాల్టి నుంచి ఈ నెల 26 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 28 న లాటరీ తీసి బార్లు కేటాయిస్తామన్నారు. ధరఖాస్తుదారులు అప్లికేషన్లను ఆన్ లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ మోడ్ లోనూ ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎంతో పారదర్శకంగా బార్ పాలసీ తీసుకురావడం జరుగుతుందన్నారు. కొత్త వారు ఈ బిజినెస్ లోకి రావడానికి కొన్ని మార్పులు చేశామన్నారు. గతంలో బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11 గంటల వరకు ఉండేవన్నారు. ఈసారి ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు బార్లకు అనుమతి ఉంటుందన్నారు. అన్ని కేటగిరీలో అప్లికేషన్ ఫీజు 5 లక్షలు గా నిర్ణయించామన్నారు. గతంలో కేటగిరీల బట్టి 7.5 లక్షలు, 10 లక్షల వరకు బార్ల అప్లికేషన్ ఫీజు ఉండేదన్నారు. కొన్ని చోట్ల మద్యం సిండికేట్లు కొత్త వారిని రాకుండా చేసే అవకాశం ఉందని, వాటిని ఆపేందుకు కొత్త నిర్ణయాలు తీసుకున్నామన్నారు. గతంలో కంటే లైసెన్స్ ఫీజు 70 నుంచి 50 శాతానికి తగ్గాయన్నారు. ఎయిర్ పోర్ట్స్ లో బార్ల లైసెన్స్ కు ప్రభుత్వం నుంచి త్వరలో గైడ్ లైన్స్ రావాల్సి ఉందన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ముక్కొల్లు త్రిసభ్య కమిటీ




**పెడన,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం ముక్కొల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎ సిఎస్ )ఛైర్ పర్సన్ గా సమ్మెట రాఘవ ప్రసాద్ (నాని)పర్సన్లు గా శాఖల మహంకాళ రావు ముక్కు సుబ్రహ్మణ్యేశ్వరరావు లు సోమవారం ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డీసీ ఛైర్మన్ పోతన స్వామి నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నాగబాబు తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎ బేగ్ గూడూరు మాజీ సర్పంచ్ జనసేన పార్టీ నాయకులు పోతన రామోజీ గూడూరు మండల బిజెపి అధ్యక్షుడు కోలపల్లి రజిని ఇతర కూటమి నాయకులు పాల్గొని పాలకవర్గ సభ్యులను అభినందించారు ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ సమ్మెట రాఘవ ప్రసాద్ మాట్లాడుతూ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సహకారంతో రైతుల శ్రేయస్సు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ అవకాశం కల్పించిన పెడన శాసనసభ్య లు కాగిత కృష్ణ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు మరియు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు కోలపల్లి చంద్రశేఖర్ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు సమ్మెట సత్యనారాయణ స్వామి (బాబు) సమ్మెట తులసిరావు కట్రెడ్డి నాగ మురళి సమ్మెట నాగభూషణం పిఎసిఎస్ సీఈవో కోలపల్లి భూషయ్య స్టాఫ్ అసిస్టెంట్లు సమ్మెట సురేష్ బాబు వి ఎస్ వి నాగరాజు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

## పాలకవర్గాలు రైతాంగ సంక్షేమం కోసం కృషి చేయాలి. - టి డి. పి.నాయకులు కె.రాజా






**గన్నవరం, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సహకార సంఘాల పాలకవర్గాలు రైతాంగ సంక్షేమం,సంఘాల బలోపేతానికి కృషి చేయాలని టిడిపి గన్నవరం నియోజకవర్గ నాయకులు కాసర్నేని రాజా అన్నారు. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం వెల్దిపాడు పిఎసిఎస్ లో సోమవారం త్రీ మెన్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. వెల్దిపాడు సొసైటీ ఛైర్ పర్సన్ గా నెక్కలపూడి రాజమన్నార్, కమిటీ సభ్యులుగా కొట్నాని శ్రీనివాసరావు, పాతూరి శివరాం లు నియమితులయ్యారు. వీరికి కేడీసీసీ ఉంగుటూరు బ్రాంచ్ మేనేజర్ పఠాన్ షరీఫ్ నియామక పత్రాలు అందజేశారు. వెల్దిపాడు సొసైటీకి ఛైర్ పర్సన్ గా నియమితులైన నెక్కలపూడి రాజమన్నార్ ను,కమిటీ సభ్యులను అభినందించారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసర్నేని రాజా మాట్లాడుతూ సహకార సంఘాల పాలకవర్గాలు నిత్యం రైతులకు అందుబాటులో ఉండి రైతాంగ సమస్యలు పరిష్కారంలో చొరవ చూపాలన్నారు. అలాగే సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొలుసు రవీంద్ర, ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్, నాయకులు పోతినేని రామకృష్ణ,నెక్కలపూడి వెంకట అప్పారావు, కొట్నాని మోహన్ రావు వెంకయ్య,గొంగాడ సాంబశివరావు, గన్నవరం ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొకినాల కిరణ్ వెన్నోతల తొట్టగుంట నాగవరప్పాడు వెల్దిపాడు గ్రామాల రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాబోయ్ కుక్కలు..

- భయపెడుతున్న వీధి కుక్కలు
- ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది మీద కుక్కలు కరుస్తున్నాయి...
- పార్కింగ్ చేసిన బండ్లు కూడా వదలటం లేదు.. సీటు కవర్లో చింపేస్తున్నాయి..
- అలా గత కొంతకాలం నుంచి ఇలానే జరుగుతుంది..
- పట్టించుకోని అధికారులు





**విజయవాడ/ సూర్యారావుపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** విజయవాడ సూర్యారావుపేట డోనకల్ రోడ్డు క్రేన్ హాస్పిటల్ దగ్గర చాలా కుక్కలు ఉన్నాయి. ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోని సిబ్బంది. వచ్చే పోయే వాళ్ళ మీద ఎగబడుతూ వాళ్ళని భయభ్రాంతులకి గురిచేస్తున్నాయి. హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బంది మీద కూడా ఎగబడటం రక్కేయటం జరుగుతుంది. హాస్పటల్లో పనిచేసే సిబ్బంది హాస్పటల్ దగ్గర పార్కింగ్ లో సీట్ కవర్లు చింపేయడం చాలా బాధాకరం. బైక్ సీట్ కవర్ అధ్వానంగా చేస్తున్నాయి.. అక్కడ చేసే సిబ్బంది చాలా బాధపడుతున్నారు. యాజమాన్యాన్ని అడిగితే కంప్లైంట్ పెట్టండి అని చెప్తున్నారు. ఎన్నిసార్లు కంప్లైంట్ పెట్టిన పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది ఈసారైనా ఈ సమస్యను పరిష్కరిస్తాయో లేదో చూడాలి.. వీధి కుక్కల మీద చర్యలు తీసుకోమని అక్కడ ప్రజలు కోరుతున్నారు..

## లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన సి.బి.ఎస్.ఇ సౌత్ జోనల్ 1 - యోగా విజేతలు







**కాకినాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలలో మూడు రోజులు పాటు నిర్వహించిన సౌత్ జోన్ యోగా పోటీలు విజయవంతంగా ముగిసాయి.ఆదిత్యా విద్యా సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ యోగా మీ జీవితాన్ని మార్చివేస్తుంది, మీరు ఊహించలేని విధంగా మీ పరిధులను విస్తృతం చేస్తుందని, ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, యోగా సాధనతో శారీరక దృఢత్వం, ఒత్తిడి తగ్గింపు, రోగనిరోధక శక్తి పెరుగుతాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆదిత్యా విద్యా సంస్థల సెక్రెటరీ నల్లమిల్లి దీపక్ రెడ్డి గారు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. యోగా అనేది ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకునే జీవన విధానం. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అమూల్య సంపద యోగా అని లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ ఎన్. సుగుణా రెడ్డి అన్నారు. అతిధుల చేతుల మీదుగా వివిధ కేటగిరీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ట్రెడిషినల్ యోగా ఆసనాల జట్టు కేటగిరీలో భాగంగా అండర్ 14 (బాలురు) జట్టు విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రీ ప్రకాష్ పాయకరావు పేట, సెయింట్ ప్యాట్రిక్ స్కూల్, పుదుచ్చేరి, వెలమ్మాళ్ విద్యాల ఎస్ఆర్ సెకండరీ స్కూల్ తేని విజేతలకి, అండర్ 17 (బాలురు) జట్టు విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రీ ప్రకాష్ (పాయకరావు పేట), మౌంట్ లిటరజ్ స్కూల్ ఫ్లైవర్, ఆర్క్ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ విజేతలకి, అండర్ 19 (బాలురు) జట్టు విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ ఎన్ కెఎస్ వివేకానంద విద్యాలయ జూనియర్ కళాశాల, పీస్ ఆన్ గ్రీన్ ఎర్త్ పబ్లిక్ స్కూల్, అమృత విద్యాలయం సీనియర్ సెకండరీ స్కూల్ విజేతలకి ట్రోఫీలను బహూకరించారు. ఆర్టిస్టిక్ యోగా ఆసనాల వ్యక్తిగత కేటగిరీలో భాగంగా అండర్ 14 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో విసి ఎస్ షెమ్ఫర్డ్ ఇంటర్నేషన్ స్కూల్ – ఆర్ ప్రేమ్ అస్విన్ ప్రసాత్, హెచ్ఎఎల్ సెకండరీ స్కూల్ కె.సూర్య లిఖిత్, వెలమ్మాళ్ విద్యాశ్రమం చెన్నై – ఎస్కెగిరి ప్రియన్, ఆదిత్య విద్యాసంస్థ విద్యాశ్రీ. ఇధజోవియన్, ఎస్టి పత్రిక్ స్కూల్ పాండిచ్చేరి ఎస్. విగుంత్ సిద్ధార్థ్ విజేతలకి, అండర్ 17 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో NSN ఎన్ ఎస్ ఎస్ మెమోరియల్ సీనియర్ సెకండరీ స్కూల్ వి లలిత్ సాయి, వెలమ్మాళ్ విద్యాల మేల్ అయనబాక్కం క్రీశ్వ, వెలమ్మాళ్ బోధి క్యాంపస్ కాంచీపురం – పి.లీలాధర్ హోల్ సెకండరీ స్కూల్ కె శ్రీ కృష్ణ, శ్రీ ప్రకాష్ బి దేవాన్ష్ నాయుడు విజేతలకి, అండర్ 19 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలో శ్రీ శక్తి ఇంటర్నేషనల్ స్కూల్ ఆర్. హర్షి, వెలమ్మాళ్ బోధి క్యాంపస్ కాంచీపురం ఎస్.కార్తీక్ నారాయణన్, అరిస్టో పబ్లిక్ స్కూల్ తిరుపతిరి పులియూర్ కడలూరు వరుణన్, శ్రీ క్రిష్టిశ్రీ రాగుల్, అమృత విద్యాలయం సీనియర్ సెకండరీ స్కూల్ ఎస్. సత్య నారాయణ విజేతలకి పతకాలను బహూకరించారు. రిథమిక్ యోగా ఆసనాల వ్యక్తిగత కేటగిరీలో భాగంగా అండర్ 14 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో కేర్ ఇంటర్నేషనల్ స్కూల్, తిరుచ్చి– ఎ. యోష్విన్, భారతీయ విద్యా భవన్ శ్రీ వెంకటేశ్వర్ వి. దివ్యంది, పిజిఎపిఎస్ స్కూల్, కోయంబత్తూరు – A.B. ఎబి.రోహిత్, ఎస్ ఎస్విఎం వరల్డ్ స్కూల్, కోయంబత్తూరు.ఎల్జి హరన్ వైభవ్, వేలమ్మాళ్ విద్యాలయ అలపాక్కం చెన్నై ఎస్. ధన విశ్వ విజేతలకి, అండర్ 17 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో కోవై పబ్లిక్ స్కూల్ ఎస్. చిత్తవ్, మౌంట్ లిటర జీ స్కూల్ ట్రిచీ డి. ప్రితీష్, శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ జిఎస్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ –ఎస్ఎస్ మోహిత్, ఎన్ ఎస్ ఎన్ మెమోరియల్ ఎస్ ఆర్ ఎస్ సి స్కూల్ ఎస్. సంజయ్ విజేతలకి, అండర్ 19 (బాలురు) వ్యక్తిగత విభాగంలో విజేతలుగా నిలిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలో పార్కు గ్లోబల్ స్కూల్ ఎబి హేమంత్, ఆరోబిడో ఇంటర్నేషనల్ స్కూల్ తిరుచ్చి సి.వి. మిదిల్, ఎమరాల్డ్ వల్లీ పబ్లిక్ స్కూల్ తమిళనాడు సేలం ఆర్. లోకేష్, అమృత విద్యాలయ్య సీనియర్ సెకండరీ స్కూల్ .ఆర్ ఎస్ సర్వేశ్వరరా,డిఎవి సీనియర్ సెకండరీ స్కూల్ బాలుర మొగప్పయిర్ –ఎస్ వి సమర్థిత్ విజేతలకి పతకాలను బహూకరించారు. సి.బి.ఎస్.ఇ సౌత్ జోనల్ 1– యోగాసన పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తిరునాం. సుబ్రహ్మణ్యం తిరుపతి, కుంచాల. సాయికృష్ణ విజయవాడ,పొలాస. వసంత్ కుమార్ విజయవాడ, ఎం. సశాంక్– విజయవాడ, తోట. దమరుక నాగ కుమార్– విజయవాడ, తరుణ్ కుమార్ కాకినాడ, ఎస్. నెల్లూరు, డా.రామారావు, వైజాగ్, వైజాగ్, డి. గాయత్రీ దేవి – కాకినాడ, బొజ్జ. రేవంత్ మణికుమార్ – కాకినాడ, పబ్బులతే పద్మావతి జెపి చక్రవర్తి – వైజాగ్, డాక్టర్ రాపార్తి శ్రీను,లక్ష్మి వెంకట సాయి కాకినాడ,సయ్యద్ యాసిన్ మొహిద్దీన్ , జిఎన్ఎస్విఎ సత్యనారాయణ %–% కాకినాడ,టి. శ్రీనివాస్–కెకెడి కె. సుస్మిత– కాకినాడ, కె.అభిరామ్ – కాకినాడ, డా. సి. హెచ్. సుధా దేవి, కంచరణ– వి.ఎన్. మూర్తి– వైజాగ్ వ్యవహరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పశ్చిమోత్తనాసనం, సర్వంగాసనం, మత్స్యాసనం, ధనురాసనం, పూర్ణ మత్స్యేంద్రాసనం, ఉత్తానపాదాసనం,పూర్ణ చక్రాసనం, కుకుటాసనం, పూర్ణ శలభాసనం, బకాసనం, వ్యాఘ్రాసనం, ఉర్ధవ కుకుటాసనం వంటి ఆసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఆంధ్రాతో పాటు తెలంగాణా, తమిళనాడు, పాండిచ్చేరి తదితర రాష్ట్రాల నుంచి అండర్ 14 ,17,19 (బాలురు) విభాగాలలో 400 మంది విద్యార్థులు,ట్రైనర్ల, కోచ్ లు, లక్ష్య పాఠశాల ప్రిన్సిపాల్ వందన బొహ్రా, వైస్ ప్రిన్సిపాల్, అకడమిక్,కల్చరల్ కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరించిన సినీ హీరో సుమన్



**తిరువూరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** తిరువూరు స్వాతంత్ర పోరాటయోధుడు సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు విచ్చేసిన ప్రముఖ సినీ హీరో సుమన్ ఆయనకు ఘన స్వాగతం పలికిన స్థానిక ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యేతో కలిసి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన హీరో సుమన్ అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న బీసీ గౌడ కులానికి చెందిన వారు అయినప్పటికీ అన్ని కులాలను కలుపుకొని దేశ స్వాతంత్రం కొరకు పోరాడాడు బీసీ కులాలకు ఒక మార్గదర్శకుడిగా నిలిచాడు ముఖ్యంగా మన తల్లిదండ్రులను మన పిల్లలను కులాన్ని కాపాడుకోవాలి జీవితమంటే ఒక పోరాటం బీసీ అంటే అన్ని కులాల కలిసిన పెద్ద కులం బీసీలందరూ కలిసి రావాలి ఎవరికి అవకాశం వచ్చిన వారిని దానిలోకి పంపించాలి చదువు ముఖ్యం అందరిని చదివించాలి భూమి ఉంటుంది పోతుంది కానీ చదువు ఎప్పుడు నిలిచి ఉంటుంది మనందరం కలిసికట్టుగా ఉండాలి నేను ఈరోజు హీరోగా ఎదిగాను అంటే దానికి కారణం బీసీ కులం కాదు అన్ని కులాలు అన్ని మతాలవారు అన్ని ప్రాంతాల వారు నన్ను ఆదరించారు నేను కులాన్ని ఇంటిలో విడిచిపెట్టి వెళ్తాను బయట వాళ్లందరూ ఎదుగుదలకు కారణం హీరోల మని చెప్పుకునే వాళ్లం మేము అసలైన హీరోలం కాదు దేశ సరిహద్దుల్లో మన కొరకు దేశం రక్షణ కొరకు కుటుంబాలను వదిలేసి బోర్డర్లో పోరాడే సైనికులే నిజమైన హీరోలు దేశం లోపల కాపాడే హీరోలు పోలీసులు మనకు ఏ సమస్య వచ్చిన పోలీసు వారికే ఫోన్ చేసి చెప్తాము లోకల్ గా కాపాడేవారు పోలీసులు కరోనా వచ్చినప్పుడు మన కుటుంబ సభ్యులు మనలను దగ్గరకు రానీయకుండా ఉంటే మన ప్రాణాలను కాపాడటానికి కులాన్ని మతాన్ని అడక్కుండా వారి ప్రాణాలను లెక్కచేయకుండా కాపాడిన డాక్టర్స్ నర్సులు మనము వాడిన వ్యర్థ పదార్థాలను బయట పారవేస్తే కరోనా సైతం లెక్కచేయకుండా మన కొరకు శ్రమించి పనిచేసిన వారు మున్సిపల్ కార్మికులు వారు రైతుల నిజమైన దేవుళ్ళు కరోనాలో మన ఆహారం పండించకపోతే దేశ ప్రజలు ఆహారం లేకుండా చనిపోతారని ముఖాలకు ముసుగు కట్టుకొని వ్యవసాయం చేసి పంట పండించి మనకు ఆహార అందించిన అసలైన హీరోస్ రైతన్నలు రైతులను కాపాడుకుందాం దేశాన్ని కాపాడుదాం అంటూ ఆయన వివరించారు

## చంద్రాల పీఏసీఎస్ ఛైర్మన్ గా రాయల సత్య బాలకుమారి

- కమిటీ సభ్యులుగా జంగా సీతారాం రెడ్డి, కొలుసు సుబ్బారావు
- త్రిసభ్య కమిటీని బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



చంద్రాలలో....





వెలగలేరులో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

**మైలవరం,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మైలవరం మండలం చంద్రాల పీఏసీఎస్ ఛైర్మన్ గా రాయల సత్య బాలకుమారి, కమిటీ సభ్యులుగా జంగా సీతారాం రెడ్డి, కొలుసు సుబ్బారావు సోమవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీ సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ కమిటీ సభ్యులు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి విశేష సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

**వెలగలేరు పీఏసీఎస్ ఛైర్మన్ గా మంచినేని..** జి.కొండూరు మండలంలోని వెలగలేరు పీఏసీఎస్ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ గా ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంచినేని రాజశేఖర్,కమిటీ సభ్యులుగా సానం నాగేశ్వరరావు, చింతా బాబూరావు సోమవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు త్రిసభ్య కమిటీ ఛైర్మన్, సభ్యులను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసం సొసైటీల ద్వారా అత్యుత్తమ సేవలను అందించాలని సూచించారు. రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, తదితరాలన్ని సకాలంలో ఇవ్వాలన్నారు.ఆన్ లైన్ డిజిటలైజేషన్ వంటి ఆధునికీకరణతో అత్యంత పారదర్శక బ్యాంకింగ్ సేవలతో పాటు ప్రభుత్వ పథకాల అమలుకు సొసైటీలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నా రు.అనంతరం సొసైటీ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ త్వరగా కోలుకోవాలని అభయాంజనేయ స్వామి ఆలయం లో పూజలు చేసిన దేశం నాయకులు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ విప్ , గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్నారు. వారు త్వరగా కోలుకొని ప్రజాజీవితంలోకి అడుగుపెట్టాలని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో తెలుగు దేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, పొట్లూరి బెనర్జీ, గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గార్లపాటి రాజేశ్వరరావు, చెరుకూరి హరికృష్ణ, బొడిచర్ల స్వామి, చీలి ఆనంద్, పరసా కృష్ణబాబు, పొట్లూరి ఫణి తదితరులు పాల్గొన్నారు.

## మైలవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**మైలవరం, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** బాధ్యతలు స్వీకరించిన ముక్కొల్లు త్రిసభ్య కమిటీ స్థానిక శాసనసభ్యుని కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన అర్థిక సాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం మండలవ్యాప్తంగా 44 మందికి రూ.24,96,737 లు మంజూరయ్యాయి.మొర్సుమిల్లి, పొందుగల, గణపవరం, మైలవరం, పోరాటనగర్ తదితర గ్రామాలకు చెందిన పలుఉరికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు చెక్కులు అందజేశారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైలవరం నియోజక వర్గ వ్యాప్తంగా 172 మందికి సీఎంఆర్ఎఫ్ కింద రూ.94,96,795ల విలువైన రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు, 28 మందికి రూ.45.50 లక్షల విలువైన ఎల్.ఓ.సిలు మంజూరైనట్లు పేర్కొన్నారు. వీటిని లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితర లు పాల్గొన్నారు.

## నిరుపేదల పాలిట సంజీవినిగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- 22 మందికి రూ.15.69 లక్షల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్




**రామచంద్రపురం,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** నిరుపేదలకు అనారోగ్య సమయాలలో సంజీవినిగా ముఖ్యమంత్రి సహాయ నిధులు (సీఎంఆర్ఎఫ్) దోహదపడుతు న్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో 22 మంది నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.15 లక్షల 69 వేల 449 రూపాయల చెక్కులను మంత్రి సుభాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన ఒక నిధని, నిరుపేదలకు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడే పేదలకు, అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే పథకమన్నారు. ఈ నిధిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్లకార్డుదారులు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు. ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న పేదలు,ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని చికిత్సలు అవసరమైనవారు ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు ప్రజా ప్రతినిధుల సిఫార్సుతో ఈ ఆర్థిక సహాయం వైద్య ఖర్చులు నిమిత్తం పొంద వచ్చునన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల సోమన్న "మేఘమాల" పుస్తకావిష్కరణ




**విజయవాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త బాలబంధు గద్వాల సోమన్న రచించిన 76వ పుస్తకం "మేఘమాల"పుస్తకావిష్కరణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ గవర్నర్ పేట, విజయవాడలో ఘనంగా జరిగింది.విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన జాతీయ శతాధిక కవి సమ్మేళనం పురస్కరించుకొని,ఆ సంస్థ అధ్యక్షురాలు కొల్లి రమావతి, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, ప్రముఖ సాహితీవేత్త,ప్రధాన కార్యదర్శి ప్రపంచ తెలుగు రచయితల సంఘం డా. జి.వి. పూర్ణచందు,ప్రసంగ ప్రజ్ఞానిధి డా. గుమ్మా సాంబశివరావు, గుఱ్ఱం జాషువా కళాపరిషత్ అధ్యక్షులు పెద్దిటి డా.యోహాను,ప్రముఖ పద్యకవి అయినాల మల్లేశ్వర రావు మరియు విచ్చేసిన ప్రముఖుల చేతుల మీద పుస్తకావిష్కరణ గావించారు. అనంతరం ఈ పుస్తకాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ తిరువాయిపేట శ్రీనివాసులు దంపతులకు అంకితమిచ్చారు. అంకితమిచ్చారు.అత్యల్ప కాల వ్యవధిలో 76 పుస్తకాలు ముద్రించి,పలు చోట్ల ఆవిష్కరించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి రవి గద్వాల సోమన్న విశేష కృషికిగాను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, ఏ. యస్. ఐ దుబ్బ భాస్కరరావు, కొప్పుల ప్రసాద్, బుర్రి విజయకుమార రాజు, ఈ వేమన మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. 'మేఘమాల 'కృతికర్త గద్వాల సోమన్నను పాఠశాల హెడ్మాస్టర్ ఏ. జాన్సన్,తోటి ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు,విద్యార్థులు అభినందించారు.

## ముంపుకు గురైన వాణిజ్య పంటల పరిశీలన



**చల్లపల్లి/అవనిగడ్డ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** చల్లపల్లి మండలం నడకుదురు గ్రామ పరిధిలో వరద , వర్షాలకు ముంపుకు గురైన వాణిజ్య పంటలను ఉద్యాన శాఖ అధికారిణి కీర్తి సోమవారం పరిశీలించారు.ముంపుబారిన పడిన పసుపు,కంద , అరటి తోటలు ఇరవై ఐదు ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు.పలువురు బాధిత రైతులు పరిశీలనలో పాల్గొన్నారు.

## తెలంగాణ జైళ్ల శాఖ ఆతిథ్యం ఇస్తున్న 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ 2025



**హైదరాబాద్, ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**2025 సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైదరాబాద్‌లో జరగనున్న 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025 గురించి తెలంగాణ జైళ్ల %డ% కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఈరోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ లో జరిగిన ఈ సమావేశంలో జైలు అధికారులు, రిటైర్డ్ సీనియర్ అధికారులు, కోచ్‌లు మరియు రిఫరీలు సహా అన్ని వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మిశ్రా ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025 యొక్క అధికారిక ఈవెంట్ వెబ్‌సైట్‌ను అధికారికంగా ప్రారంభించారు. దీనితో పాటు, అధికారిక లోగోను ఆవిష్కరించారు, ఇది జాతీయ ఈవెంట్ సజావుగా నిర్వహించడానికి ఒక ముఖ్యమైన అడుగు. ఈ ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా, పాల్గొనే రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు తమ కంటింజెంట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగలవు. ఈ వేదిక సమగ్ర సమాచార కేంద్రంగా కూడా పనిచేస్తుంది, ఈవెంట్ సంబంధిత వివరాలు, నవీకరణలు మరియు స్పష్టీకరణలకు ప్రాప్యతను అందిస్తుంది. సమీక్ష సందర్భంగా, డాక్టర్ సౌమ్య మిశ్రా కొనసాగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు మరియు ఈ ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమం సజావుగా నిర్వహించబడుతుందని నిర్ధారించుకోవడానికి ఖచ్చితమైన ప్రణాళిక మరియు జట్టుకృషి అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇప్పటివరకు, 22 రాష్ట్రాలు పాల్గొనడాన్ని ధృవీకరించాయి, వీటిలో 13 రాష్ట్రాలు ఇప్పటికే తమ పాల్గొనేవారి జాబితాను సమర్పించాయి. దేశవ్యాప్తంగా 1200 మందికి పైగా పాల్గొనేవారు పాల్గొంటారని భావిస్తున్నారు, ఇది ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్‌ల చరిత్రలో అతిపెద్ద సమావేశాలలో ఒకటిగా నిలిచింది. 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్-2025ను గొప్పగా విజయవంతం చేయడానికి బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ %డ% డెవలప్‌మెంట్ తో సన్నిహిత సమన్వయంతో తెలంగాణ జైళ్ల సమిష్టి నిబద్ధతను సమావేశం హైలైట్ చేసింది. ఈ కార్యక్రమానికి వై. రాజేష్, జైళ్ల ఐజి ఎన్. మురళీ బాబు, జైళ్ల ఐజి డాక్టర్ డి. శ్రీనివాస్, జైళ్ల డిఐజి (హెచ్‌ఆర్)బీ మరియు ఎం. సంపత్, జైళ్ల డిఐజి (డబ్ల్యుఆర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖకు చెందిన రిటైర్డ్ సీనియర్ అధికారులు, సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు మరియు అన్ని కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఏకగ్రీవంగా ఎన్నిక



**కూకట్ పల్లి ఆగస్ట్18(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం సభ్యులందరూ కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావును మర్యాద పూర్వకంగా కలిశారు. కార్పొరేటర్ రోజా దేవి రంగారావు సలహాదారులైనటువంటి రాములు సాగర్, రామ్ సాగర్, నర్సింగ్ రావు, సత్యనారాయణ, అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి అనిల్, మరియు సొసైటీ మెంబర్లు అందరినీ సన్మానం చేసి మీ వెల్ఫేర్ పరిధిలో ఉన్న ప్రజలందరికి మీరు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని మాకు తెలిపినచో మేము వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కారం చేసే విధంగా చేస్తామని అన్నారు.

## స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 కింద ఎక్స్‌పోజర్ స్టడీ టూర్‌కి ఎంహెచ్వో పృథ్వీ చరణ్



**కాకినాడ: ఆగస్ట్18(వార్తాప్రభ)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0 (ఎస్ బిఎం-యు2.0) సర్క్యులర్ ఎకానమీ దృష్టిలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యు ఎం) కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల 19 నుండి 23 వరకు ఎక్స్‌పోజర్ స్టడీ టూర్ నిర్వహించనుంది. ఈ టూర్లో పాల్గొనడానికి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్ ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. రాజస్థాన్‌లో మూడు రోజులు పాటు జరిగే ఈ స్టడీ టూర్లో తడి,పొడి వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు, సి బి జిప్లాంట్లు,సి,డి సిండికేట్ వ్యర్థాల ప్లాంట్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, అలాగే ఇ-వేస్టు స్లాటర్ వ్యర్థాలు, కోడి వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాలను పరిశీలించనున్నారు. ఇతర రాష్ట్రాల యుఎల్బ్ సౌకర్యాలను సందర్శించి, స్థానిక అధికారులతో సమావేశమై,వివిధ సామర్థ్యాల ప్లాంట్లను అధ్యయనం చేసి, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయదగిన ఉత్తమ పద్ధతులపై వివరణాత్మక నివేదిక సిద్ధం చేయడం జరుగుతుంది.

# అరేయ్... పిచ్చోడా!!

- సిగ్గుందారా.... తెలివి ఉందారా ● సింగరేణి ఆఫీసులో అధికారి బూతు పురాణం
- కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బందిపై బీపీ ఫైర్ ● ఛాంబర్లోకి వెళ్లాలంటే వణుకుతున్న ఎంప్లాయిస్






**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)**అరేయ్... పిచ్చోడా, సిగ్గుందారా.... తెలివి ఉందారా.., ఇడియట్ .... బుద్ధి లేదా అనే బూతు పురాణం సింగరేణి ఆఫీసులో నిత్యం వినిపిస్తూ దర్శనమిస్తున్నదని విశ్వసనీయ సమాచారం. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఒకానొక శాఖలో కొత్త సీటుపై కూర్చున్న ఒక అధికారి కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బందిపై బీపీ ఫైర్ అవుతున్నారు. కమ్యూనిటీ అహంకార ధోరణి సైతం చూపిస్తున్నట్లు వినికిడి. ఆ సారు అనవసరంగా నానా మాటలు తిడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారు అంటూ అందులో పని చేసే ఉద్యోగులు, సిబ్బంది తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక తమకు దగ్గర ఉన్న యూనియన్ లీడర్లు, జర్నలిస్టులకు చెప్పుకొని కన్నీరు మున్నీరు అవుతున్నట్లు సమాచారం. జన్మనిచ్చిన తల్లిదండ్రులు అనవసరంగా తిడితేనే మాట పడని ఈ రోజుల్లో పైస్థాయి అధికారి తిట్టడం ఏంటనీ తమలో తామే కుమిలిపోతున్నారట. ఆఫీస్ బాయ్ ద్వారా సారు పిలుస్తున్నాడు అంటూ పిలుపు వచ్చిందంటే చాలు ఛాంబర్లోకి వెళ్లాలంటే వణుకుతున్న ఎంప్లాయిస్ పరిస్థితిని ఆ కార్యాలయ పెద్ద సారు విచారణ చేపట్టి సదరు అధికారిని మందలించడమా లేదా బదిలీ చేయడమా తదితర చర్యలు చేపట్టి ఇలాంటి బూతు పురాణాలను పవిత్ర కార్యాలయాలలో బాయ్ కాట్ చేసే విధంగా కృషి చేయాలనేది అంతర్గత డిమాండ్. చూద్దాం సింగరేణి పెద్ద సార్లు వీటి పైన విచారణ కమిటీ వేసి నిజ నిజాలను నిర్ధారణ చేసి చర్యలు చేపడతారో లేదో కాలమే సమాధానం చెబుతుందని మరికొందరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# "శానిటేషన్ స్టాఫ్"కి రైన్ కోట్లు!!

- వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా పనిచేయండి ● అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేయాలి ● రామగుండం నగరపాలక కమిషనర్ జే.అరుణశ్రీ





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 18 (వార్తాప్రభ ప్రతినిధి)** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా పనిచేయండి అని రామగుండం నగరపాలక కమిషనర్ జే.అరుణశ్రీ పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో "శానిటేషన్ స్టాఫ్"కి రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణ మరింత పకడ్బందీగా చేయాలి అని సూచించారు. నాణ్యతలో రాజీ పడకుండా ఉత్తమమైన రైన్ కోట్లు సిబ్బందికి అందించామని తెలిపారు. ప్రమాదాలకు, అనారోగ్యానికి గురికాకుండా విధినిర్వహణలో అధికారులు సూచించే జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# ఈస్ట్ హైదరాబాద్, ఐఎంఏ ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్.

### లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ సౌజన్యంతో...





**కాప్రా, ఆగస్టు 18:(వార్తా ప్రభ)** కాప్రా: లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఈసీఎల్ వారి ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్ ను ఏఎస్ రావు నగర్ పరిధిలో ఉన్న హొటల్ కినారా గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను తెలంగాణ రాష్ట్రంలోని , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ సంయుక్తంగా లైవ్ వర్క్ షాప్ ను సోమవారం హొటల్ ఆరంభించారు. ఈ వర్క్ షాప్ కు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైద్యులు అంతర్దృష్టి విద్యా చర్చలతో పాల్గొన్నారు. ఇందులోని లైవ్ డమాన్స్ట్రేషన్ స్టేషన్లో భాగంగా సంక్లిష్టమైన జీవక్రియల శస్త్ర చికిత్సల గురించి గ్యాస్ట్రిక్ బైపాస్ ల గురించి, లైవ్ డమాన్ స్టేషన్ తో బాటు ఆంటీ సీయోలిసిస్ హెర్నియా తదితర శస్త్ర గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిపుణుల సర్జికల్ టీము తదితర డాక్టర్ల మాట్లాడారు. ఈ అకాడమిక్ సెషన్ లో సింగల్ పోర్టు సర్జరీ మెటబాలిక్ సర్జరీ ట్రాన్సరల్ థైరాయిడమిక్రి ఐవి న్యూట్రిషన్ యాంటీ ఏజింగ్ ట్రీట్మెంట్, హార్ట్ బార్ చికిత్స విధానాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎస్ రాజకుమార్, డాక్టర్ కెఆర్ రావు, డాక్టర్ కే ఎల్ ధర్మేంద్ర, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనిరుద్ రాజకుమార్ ,డాక్టర్ శ్రేయ రాజ్ కుమార్,డాక్టర్ వాసుదేవరావు,డాక్టర్ రఘుపతి రెడ్డి, డాక్టర్ అశోక్, పాల్గొన్నారు. డాక్టర్ దుర్గాప్రసాద్ నేతృత్వంలోని ఐఎంఏ వైద్యుల బృందం పాల్గొన్నారు. ఈ సంఘటన ప్రపంచ స్థాయికిత్స నైపుణ్యం చికిత్సలు తదితరాల గురించి అభ్యాసం శ్రేష్టతకు అంకిత భావానికి ప్రతిభమిస్తుంది. ఈ వర్క్ షాప్ ప్రపంచ స్థాయి నైపుణ్యాలకు వేదికగా నిలిచింది.

# ప్రజలు ఇబ్బంది పడకుండా డ్రైనేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగష్టు 18 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్య పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి మరియు జలమండలి అధికారుల తో కలిసి పరిశీలించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సాయి నగర్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని,ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని,ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని,డ్రైనేజి మ్యాన్ హెూల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని,మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హెూల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి, నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని,అవసరమున్న చోట మ్యాన్ హెూల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని అధికారులకు పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని,ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానాని, ప్రతి కాలనీ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రగామి నియోజకవర్గం గా తీర్చిదిద్దుతామని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం నారాయణ,మేనేజర్లు సునీత, శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి లో దారుణం..

### ఒంటరిగా ఉన్న మైనర్ బాలిక హత్య.

**కూకట్ పల్లి, ఆగస్ట్ 18(వార్తాప్రభ):**కూకట్ పల్లి లో దారుణం చోటు చేసుకుంది. సంగీత్ నగర్ లో ఓ మైనర్ బాలిక(12) సోమవారం దారుణ హత్యకు గురైంది. తల్లిదండ్రులు పనికి వెళ్లడంతో బాలిక ఒంటరిగా ఇంట్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికులు ఇచ్చిన సమాచారంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అదనపు సమాచారం అందాల్సి ఉంది.

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో బాబు జగ్జీవన్ రామ్ నూతన కమిటీ నియామకం,

### 70 మందితో కొలువుదిరిన జంబో నూతన కమిటీ





**జవహర్ నగర్, ఆగస్టు 18: (వార్తాప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని స్థానిక అంబేద్కర్ నగర్లో సోమవారంనూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు అందరూ గడిపై సునీల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గడిపే సునీల్ మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్ డివిజన్అభివృద్ధి కొరకు పాటుపడుతు ప్రజలను సమైక్య పరుస్తు, ప్రజా అభివృద్ధి కొరకు ప్రభుత్వ పథకాలను, ప్రజలకు అందే విధంగా ఉన్నత అధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ సమన్యాయం కలిగెలా అందరికోసంఆహర్నిషలు కృషి చేస్తూ అందరికీ అందుబాట్లో ఉండి నా వంతు సహకారం అందిస్తా నన్నారు అనంతరం కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు : జడల బాలక్రిష్ణ -ఉపాధ్యక్షులు గోపి రాజేష్- ఉపాధ్యక్షులు, గున్నీ నవీన్. ఈ రెళ్ళి రాజెందరి. సహాయ కార్యదర్శి: సంగసాక, ఆంజనేయులుకోషాధికారి - న్యాలపల్లి, మహిదరి. ప్రచార కార్యదర్శి: సాయిపోగు నిఖిల్ప్రచార కన్వీనర్. బొట్ల అరుణ్. కార్యవర్గం, బోడగల్ల మహేష్.పెద్దింటి జోసఫ్, తదితరలు రాము, న్యాల పల్లి నరిందర్, గంధమాలయాదగిరి - మంద ఆనంద్, మాదుగుల నిజయ్, పెర్క కనకమ్మ, బాల నరసింహ, యాదగిరి తధితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శిఖరం నిర్మాణ శంకుస్థాపన ఘనంగా ప్రారంభం:



**కూకట్ పల్లి ఆగస్టు 18 (వార్తాప్రభ):** కూకట్ పల్లి దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు, సంఘ అధ్యక్షుడు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు. గోపుర నిర్మాణ ప్రారంభం భక్తులకు ఆనందాన్ని కలిగించిందని, ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్ నియామకం



**కూకట్ పల్లి ఆగస్టు18(వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా వివిధ రూపాల్లో పార్టీకి, జిల్లా ప్రజలకు విశేష స్థాయిలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడిటోరియల్

## దేశాన్ని వీడుతున్న మేధావులు!

భారతదేశం నుంచి మేధావులు, ప్రతిభావంతులు విదేశాలకు వలస వెళ్లడం అనేది ప్రస్తుత కాలంలో తీవ్రమైన చర్చనీయాంశంగా మారింది. ఈ సమస్యను "బ్రెయిన్ డ్రెయిన్" లేదా మేధోవలస అంటారు. ఇది కేవలం పెట్టుబడిదారులకు మాత్రమే పరిమితం కాకుండా, ఇంజినీర్లు, డాక్టర్లు, %జీజు% ర్యాంకర్ల వంటి ప్రతిభావంతులూ విదేశాలకు వెళ్తున్నారు. దీనివల్ల దేశం ఏటా సుమారు 2 బిలియన్ డాలర్ల మేధస్సును కోల్పోతున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితి దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా పరిణమిస్తుంది. ఈ మేధోవలసకు పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి అవినీతి – రెడ్ టేపిజం. ప్రభుత్వ వ్యవస్థల్లో ఉన్న అవినీతి, పనిలో జాప్యం (రెడ్ టేపిజం) ప్రతిభావంతులకు నిరాశ కలిగిస్తున్నాయి. తమ ప్రతిభకు సరైన గుర్తింపు, అవకాశం లభించదని భావించినప్పుడు, వారు పారదర్శకంగా ఉండే విదేశీ వ్యవస్థల వైపు మొగ్గు చూపుతారు. దేశంలో ఉన్నతమైన విద్యావంతులకు, ప్రతిభావంతులకు తగిన ఉద్యోగావకాశాలు, పరిశోధనా సౌకర్యాలు లేకపోవడం ఒక ముఖ్య కారణం. ముఖ్యంగా పరిశోధన, అభివృద్ధి (%=ఉణ%) రంగంలో ఇంకా చాలా లోటు ఉంది. విదేశాల్లో లభించే ఉన్నత జీవన ప్రమాణాలు, మంచి వేతనాలు, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రమైన వాతావరణం కూడా యువతను ఆకర్షిస్తున్నాయి. కొందరు ప్రతిభావంతులు, తమకు తగిన అర్హతలు ఉన్నప్పటికీ, రిజర్వేషన్ల కారణంగా మంచి అవకాశాలను కోల్పోతున్నామని భావిస్తున్నారు. ఇది వారిలో అసంతృప్తిని పెంచి, విదేశాలకు వెళ్లేలా ప్రోత్సహిస్తుంది. అయితే, దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రతిభ ఉంటే రిజర్వేషన్లు అడ్డంకి కావని, సొంత మార్గాలను అన్వేషించుకోవచ్చని మరికొందరు వాదిస్తున్నారు.మేధోవలస వలన దేశానికి జరిగే నష్టం అపారమైనది. విద్య, నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతుంది. కానీ ఆ పెట్టుబడుల వల్ల అభివృద్ధి చెందిన ప్రతిభ విదేశాలకు తరలిపోతే, దాని ప్రయోజనాలు ఆ దేశాలకు దక్కుతాయి. ఇది మన దేశ ఆర్థికాభివృద్ధిని మందగింపజేస్తుంది. దేశాభివృద్ధికి అవసరమైన ఆలోచనలు, ఆవిష్కరణలు, నైపుణ్యం దేశం వెలుపల ఉండిపోతాయి.ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం.. సమాజం ఉమ్మడిగా కృషి చేయాలి. కొన్ని పరిష్కార మార్గాలు.. ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లు, వ్యాపార అనుమతుల్లో పారదర్శకతను పెంచడం ద్వారా అవినీతిని తగ్గించవచ్చు. ప్రతిభావంతులను గుర్తించి, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలి. పరిశోధన, ఆవిష్కరణలకు మరింత నిధులు కేటాయించాలి. దేశీయంగా కొత్త పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు గల ఉద్యోగావకాశాలను సృష్టించాలి. విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులు వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి.ఈ చర్యలు తీసుకుంటేనే, దేశంలోని ప్రతిభావంతులు దేశంలోనే ఉండి, అభివృద్ధికి దోహదపడతారు. మేధోవలసను అరికట్టి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడం మన అందరి బాధ్యత.

# మెడికల్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగ పరచుకోవాలి

### -సామినేని వెంకట కృష్ణప్రసాద్



**జగ్గయ్యపేట ఆగష్టు 18 (వార్తా ప్రభ ప్రతినిధి)** పట్టణం, విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయం నందు ఇటీవల ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పుట్టినరోజు సందర్భంగా పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, విజయవాడ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరం నందు పరీక్ష చేసుకున్న కొంతమందికి వారి కంటి శుక్లాల ఆపరేషన్ నిమిత్తం జగ్గయ్యపేట నుండి విజయవాడ తరలించుంటకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్. ఈ సందర్భంగా సామినేని వెంకట కృష్ణప్రసాద్ కంటి ఆపరేషన్ కొరకు విచ్చేసిన వారితో మాట్లాడి వారికి కంటికి సంబంధించిన జాగ్రత్తల గురించి తగు సూచనలు చేశారు, ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. సందర్భానుసారం ఏర్పాటు చేసే మెడికల్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పిన్నమనేని సిద్ధార్థ కాలేజీ వారికి మరియు పనిచేస్తున్న డాక్టర్ల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, సయ్యద్ బలసైదా , ఆవాల భవానీ ప్రసాద్ , షౌకత్ అలీ , ఈమని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులలో అగ్రగణ్యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్- సామినేని వెంకట కృష్ణప్రసాద్



**జగ్గయ్యపేట ఆగష్టు 18 (వార్తప్రభ)**ఆజాద్ హిందూ ఫోజ్ వ్యవస్థాపకులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ యువనాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్ మరియు ఇతర నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.సామినేని వెంకట కృష్ణప్రసాద్ ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడని 'నాకు మీ రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని యువతరాన్ని ఉత్తేజితులను చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఎంతో మందిని ఆ రోజు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేలా చేసిన మహావ్యక్తి అని తెలిపారు.బి ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, మాజీ కౌన్సిలర్ చారుగుండ్ల కొండా , జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్, షౌకత్ అలీ , ఆవాల భవానీ ప్రసాద్ , పొలంపల్లి బాలకోటి , యెల్లోజీ జాదవ్ , నరేష్ గౌడ్, పొట్టబత్తిన రఘు , రాజశేఖర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 18 (వార్తప్రభ )** ఇటీవల కురిసిన వర్షాల కారణంగా జగ్గయ్యపేట పట్టణంలోని విలియంపేట రైల్వే ట్రాక్ వద్ద రోడ్డు కోతకు గురైన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక నాయకులతో సమీక్ష జరిపి, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ క్రమంలో సోమవారం జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను ఎమ్మెల్యే స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ప్రజలకు సౌకర్యం కలగాలనే దృష్ట్యా పనులు నాణ్యంగా, వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో అట్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాలనీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద

# ఉచిత మెగా సంచార వైద్య శిబిరం



**జగ్గయ్యపేట ఆగష్టు 18 (వార్తప్రభ)**ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి కుటుంబం అంతా ఆనందంగా ఉండాలి . అనే ఉన్నత ఆశయంతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో ఆర్టీసీ కాలనీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద ఉచిత మెగా సంచార వైద్య శిబిరం లో సోమవారం రోజున 341 మంది వైద్య సేవలు పొందారు .ఈ వైద్య శిబిరంలో కంటికి సంబంధించి వైద్య సేవలు పొందిన వారు 175 మంది.జనరల్ వైద్య సేవలు పొందిన వారు 105 మంది. దంత వైద్య సేవలు పొందిన వారు 61 మంది .కంటి వైద్య సేవలో పొందిన వారిలో కళ్ళజోడులు 127 మందికి, ఆపరేషన్లు 42 మందికి, అందులో శుక్లములు ఉన్నవారు 33 మంది, పొరలు ఉన్నవారు 9 మంది గా గుర్తించడం జరిగింది. వీరికి త్వరలో శంకర నేత్రాలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు చేయించబడునని.అలాగే జనరల్ వైద్య శిబిరంలో ఈసీజీలు 11 మందికి, ఎక్స్రేలు నలుగురికి ,షుగరు బిపి ,రక్త పరీక్షలు చేయించుకున్న వారు మొత్తం 341 మంది.వీరిలో అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు ఇవ్వబడినవని జయప్రదం ఫౌండేషన్ వారు తెలియజేసారు.ఈ శిబిరంలో ఫౌండేషన్ పట్టణ కోఆర్డినేటర్ మైనేని రాధాకృష్ణ , కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు యామర్తి బోస్ యాదవ్, దేవరకొండ హనుమంతరావు, (ఆనంద్), కాసర్ గడ్డ వెంకటేశ్వరరావు, కొత్త నాగరాజు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆర్పీలు, వాగ్దేవి కళాశాల నర్సింగ్ విద్యార్థినీలు, ఫౌండేషన్ వాలంటీర్లు ,పాల్గొని ఈ శిబిరంలో విశేషమైన సేవలు అందించారు.

# పశువులకు ఆపరేషన్ లో మచిలీపట్నంలో నిర్వహించాలి

### - బీసీ సంక్షేమ సంఘం



**మచిలీపట్నం ఆగష్టు 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ప్రభుత్వ పశువుల ఆసుపత్రిని పాలి క్లినిక్ గా మార్చి తద్వారా శస్త్ర చికిత్సలను అందుబాటులోకి తేవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ కు బి.సి సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకు బోయిన సుబ్రమణ్యం సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పశువుల ఆసుపత్రిలో సేవలు అంతంతమాత్రంగా ఉండడం సిగ్గుచేటన్నారు. సిబ్బంది, మందుల కొరత తో రైతులు ఇబ్బందుల కు గురవుతున్నారని తెలియజేశారు. మచిలీపట్నం కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రమైనప్పటికీ పశువులకు శస్త్ర చికిత్స అవసరమైనప్పుడు గన్నవరం వెటర్నరీ ఆసుపత్రికి రిఫర్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాబట్టి ఆసుపత్రిని పాలి క్లినిక్ గా మార్చి, నిరుపయోగంగా ఉన్న ఆపరేషన్ థియేటర్ ను అందుబాటులోకి తేవాలన్నారు. అంతేకాకుండా దీనివలన సిబ్బంది కొరత నివారణతో పాటు, మూగజీవాలకి మెరుగైన వైద్య సేవలు అందుతాయని సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు. అలాగే పశువులకు సంబంధించిన మందులు అందుబాటులో లేకపోవడంతో బయట మందుల దుకాణాల్లో కొనుక్కోవాల్సిందిగా వైద్యులు సూచిస్తున్నారు. కాబట్టి ఆసుపత్రి ప్రాంగణంలోనే జనరిక్ మందులు దుకాణాలను అందుబాటులోకి తెచ్చి రైతులు మందులు,టీకాలు కోసం వెచ్చిస్తున్న వేలకు వేల రూపాయల భారాన్ని తగ్గించాలని కోరారు. పశువులకు సంబంధించిన లేబరేటరీ పరీక్షలు జరగడం లేదన్నారు. సంచార వ్యానులు ఎక్కడ కాన రావడంలేదని తెలిపారు. అంతేకాకుండా సంబంధిత వైద్యులు ప్రైవేట్ మందుల దుకాణాల వారి ఆధ్వర్యంలో క్లినిక్లు నడుపుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారని సుబ్రహ్మణ్యం అన్నారు. పైన పేర్కొన్న అంశాల అన్నింటిని నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ డీ.కే బాలాజీకి బి.సి సంక్షేమ సంఘం తరపున వినతి పత్రం సమర్పించడం జరిగిందని శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు, ధనికొండ చిన్ని, భోగి రెడ్డి సుభాని, అన్సారి, ఎం. రామరాజు, బోయిన రమేష్, ఎం. గోపి తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర పర్యావరణం అటవీ అధికారులతో ఎంపీ సమీక్ష సమావేశం.



**మచిలీపట్నం ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఢిల్లీలో లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన కేంద్ర పర్యావరణం, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారని సోమవారం మచిలీపట్నం ఎంపీ పార్టీ కార్యాలయం సిబ్బంది తెలిపారు ఈ సమావేశంలో సెక్రటరీ తన్మయ్ కుమార్, డీజిఎఫ్ , ఎస్ ఎస్ సురేష్ కుమార్ అవస్తి, అడిషనల్ సెక్రటరీలు నరేష్ పాల్ గాంగవర్, వీర్ విక్రమ్ యాదవ్, ఆనంద్ మోహన్, జాయింట్ సెక్రటరీలు సమ్మెట ప్రసాద్, రజిత అగర్వాల్, వేద ప్రకాష్ మిశ్రా, నీలేష్ కుమార్ షా, సత్యజిత్ మిశ్రా, అడిషనల్ డైరెక్టర్ (డబ్ల్యు సి సి బి ) మిస్ రుచిక ఋషి తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ కొండప్రాంత వాసులకు పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది కొండంత అండగా.....హితబోధ..

### కొండ రాళ్లు జారిపడి ప్రాణ నష్టం, ఆస్తినష్టం జరక్కుండా ముందస్తు గా..... పునరావాస కేంద్రంలో సురక్షితంగా వుండండి



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొండప్రాంత వాసులకు కొండంత అండగా నిలుస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండప్రాంత ప్రజలు ప్రాణాలు ఆస్తులు ఫణంగా పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి తరుణంలో భవానిపురం సిమెంట్ రోడ్ ఏరియా వందలాది మెట్లు ఎక్కి కొండప్రాంత ప్రజల ఇళ్ల వద్దకు వెళ్ళి బారివర్షాలు కారణంగా కొండప్రాంతంలో కొండ రాళ్లు పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా ఇళ్ళు ఖాళీ చేసి పునరావాస సెంటర్స్ నకు వెళ్ళవలసినదిగా చెబుతున్నారు. ముక్యంగా గతంలో చేదు అనుభవాలు, ఇలాంటి ముసురు వల్ల జరిగిన ప్రాణహాని, ఆస్తులు విధ్వంసం పరిస్థితులు ప్రతి ఒక్కరికీ వివరించారు. పశ్చిమ తహశీల్దారు షేక్ ఇంతియాజ్ పాషా అదేశాలు మేరకు సెక్రెటరీ లతో కలసి వెళ్ళి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ వెస్ట్ రీసర్వేయర్, డిప్యూటీ తహశీల్దార్ పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివద్ధికి భక్తుల విరాళాల వెల్లువ...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ దేవ స్థానాల పునర్నిర్మాణ పనులకు విసనగిరి సన్యాసిరావు, చంద్రమ్మ దంపతుల స్మారకార్థం రూ.20వేలతో పాటు విసనగిరి అప్పలస్వామి స్మారకార్థం మనవడు పోతురాజు రూ.10వేల విరాళాలు ఇచ్చారు. ఈ విరాళాల్ని గుడ్లవల్లేరు ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావుకు అందించారు. అలాగే శనగశెట్టి దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థం కుమారుడు శేషుబాబు రూ.10,116ను అందించారు. వల్లభనేని రామచంద్రరావు(బాబ్జి) స్మారకార్థం కుమారుడు వల్లభనేని కష్ణ(యూఎస్ఏ) రూ.50వేలను అట్లూరి అమర్ ద్వారా అందించారు. కాళేపల్లి అనిల్కుమార్, నాగ షర్మిళ రూ.15,116ను అందజేశారు. కాళేపల్లి సూర్యతేజ, విష్ణు వందన దంపతుల కుమార్తె లాస్యశ్రీ మాన్వి రూ.10,116 అందించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, పీఏసీఎస్ అధ్యక్షుడు వెనిగళ్ల నాగేశ్వరరావు, చాపరాల సుధాకర్, ఆలయ ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కొండ ప్రాంతాలలో ప్రమాదానికి గురయ్యే ఇళ్లలో నివసిస్తున్న వారికి వెంటనే జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్లను కేటాయించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొండ ప్రాంతాలలో ప్రమాదానికి గురయ్యే ఇళ్లలో నివసిస్తున్న వారికి వెంటనే జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్లను కేటాయించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం చిట్టినగర్ ప్రాంతంలో పర్యటించి కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తన పర్యటనలో ప్రమాదానికి గురయ్యే ఒక ఇంటిని పరిశీలించి అక్కడ నివసిస్తున్న తేజ మరియు నాగమణితో మాట్లాడారు, వారు ఇల్లు కేటాయిస్తే వెంటనే అక్కడికి వెళ్తామని అంగీకారం తెలపడంతో, టౌన్ ప్లానింగ్ మరియు జెడి అమృత్ సమన్వయంతో వెంటనే ఇంటిని కేటాయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర పరిధిలోగల కొండ ప్రాంతంలో నివసిస్తున్న ఇళ్లలో ప్రమాదానికి గురయ్యే ఇళ్లను గుర్తించి వెంటనే వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించాలని, ముందు వారికి ఇళ్లను కేటాయించి, వారు కేటాయించిన ఇంటిలోకి వెళ్లిన తదుపరి, కొండపైనున్న ఇళ్లను తొలగించి మరల ఆక్రమణకి గురికాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొండవాలు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా ఏ ప్రమాదం రాకుండా ముందస్తు చర్యలుగా వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు జె. శ్రీనివాస్, జి.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ స్పెషల్ క్యాంపులు సద్వినియోగించుకోండి

### చేజర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి అమర్



**చేజర్ల ఆగష్టు 18 (వార్తాప్రభ)** మండలంలో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అమర్ తెలిపారు. ఆగస్టు 19 నుంచి 30 వరకు వివిధ సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయి.ఆగస్టు 19 నుంచి 21 వరకు తూర్పుపల్లి ఏటూరు సచివాలయాల్లో 22 నుంచి 23 వరకు పాదేరు ఆదురుపల్లి సచివాలయాలలో 28 నుంచి 29 వరకు పాతపాడు వావిలేరు సచివాలయాలలో నిర్వహించనున్నారు.0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు నూతన ఆధార్ కార్డులు బయోమెట్రిక్ అప్డేట్ సదుపాయం ఉంటుందని తెలిపారు.మండల వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలని ఆయన కోరారు.

# చిల్లకల్లు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి))** మండలం చిల్లకల్లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా కరెంటు లో వోల్టేజీ సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం స్థానికులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దృష్టికి తీసుకువచ్చారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. వెంటనే ఎలక్ట్రికల్ ఏ డి, ఏ ఈ లను పిలిపించి పరిస్థితిని వివరిస్తూ, అవసరమైన చోట కొత్త ఎలక్ట్రిక్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి కాలనీవాసులకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయానికి అర్జీలను పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ మీకోసం కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను నిర్ణీత సమయానికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావు, బందరు ఆర్డిఓ కే స్వాతితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన అర్జీల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి అర్జీదారులకు సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ యూరియా కేవలం వ్యవసాయ రైతులకు మాత్రమేనని, పౌల్ట్రీ, ఆక్వా, పరిశ్రమలు తదితర వ్యవసాయేతర అవసరాలకు వినియోగించకూడదని హెచ్చరిస్తూ, దీని పర్యవేక్షణ కోసం వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక, పరిశ్రమలు తదితర శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షిస్తూ నిబంధనలకు విరుద్ధంగా యూరియాను వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే చట్టపర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల నాలుగు వారాలపాటు శిక్షణకు ఢిల్లీ వెళ్ళిన జిల్లా కలెక్టర్ తన అనుభవాలను పంచుకుంటూ, ఈ శిక్షణలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 75 మంది అధికారులు పాల్గొన్నారని, దీని ద్వారా ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నామన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు



(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతిక పరిజ్ఞానాన్ని రోజువారి వృత్తిలో వినియోగించడం ద్వారా పనిని సులభతరం చేసుకోవచ్చని ఆ దిశగా ప్రయత్నం చేయాలని అధికారులకు సూచించారు. తాను ఐఏఎస్ గా ఎంపికైన అనంతరం వివిధ దశల్లో ఇది 3వ శిక్షణ అని తెలిపారు. శిక్షణలో ఉత్తమ అధికారిగా ఎంపికైనందుకు జిల్లా కలెక్టర్ ను జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సత్కరించి అభినందించారు.

**మీకోసం అర్జీలలో కొన్ని:** కోడూరు మండలం దింటిమెరక గ్రామంలోని దివి ఈస్ట్ ఛానల్ కుడివైపు గట్టుపై గ్రామానికి చెందిన ఒకరు రేకుల షెడ్డు నిర్మించి మద్యంతో పాటు ఖైనీ, గుట్కా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తూ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల, అంగనవాడి కేంద్రంలోని పిల్లలకు, అదేవిధంగా గ్రామంలోని మహిళలకు ఇబ్బందికర పరిస్థితులు కలిగిస్తున్నారని, షెడ్డు తొలగించి గ్రామంలో ప్రశాంత వాతావరణం కల్పించుటకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అర్జీ సమర్పించారు.

**గీత కులాల మద్యం బార్ లకు డ్రా తీసిన జిల్లా కలెక్టర్** నూతన బార్ పాలసీ 2025%-%2028లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గీత కులాలకు కేటాయించిన నాలుగు మద్యం బార్ లను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారుల సమక్షంలో సోమవారం పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ డ్రా ద్వారా షాపులను కేటాయించారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు ఒకటి, గుడివాడ మున్సిపాలిటీకి ఒకటి, అదేవిధంగా తాడిగడప మున్సిపాలిటీ రెండు బార్ లు కలిపి మొత్తం నాలుగు మద్యం బార్ లను గీత కులాలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా, వాటిలో తాడిగడప%-%1 గౌడ్ కులానికి ఒకటి, మిగిలిన మూడు ప్రాంతాలను గౌడ కులానికి డ్రా ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ హౌసింగ్ పీడీ పోతురాజు, డిపిఓ జే అరుణ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సిపిఓ భీమరాజు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్రావు, ఉద్యాన శాఖ అధికారిణి జే జ్యోతి, జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు గంగాధర్, భార్గవ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ కి ఘన నివాళి



**తిరువూరు... ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ మరియు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాట యోధుడు, స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80 వ. వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఆయన చిత్ర పటానికి,అదే విధంగా తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించి, ఆయన ఆజాద్ హిందు ఫౌజ్ స్థాపించి ఆంగ్లేయులను భారతదేశము నుంచి తరిమి వేయడం ద్వారా భారతదేశానికి స్వాతంత్రం కోసం ఆయన పోరాడిన పోరాట పటిమను గూర్చి పలువురు వక్తులు కొనియాడుతూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో తిరువూరు మండల,పట్టణ మరియుబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాస రావు, ఏ. జీవన్ బాబు, బొడ్డు ప్రకాష్ రావు, బి.సి.సెల్ రాష్ట్ర నాయకులు గంజా కృష్ణ మోహన్, ఓ.బి.సి సెల్ తిరువూరు నియోజకవర్గ కన్వీనర్ జీడిమల్ల బాలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, యిజ్జాడ జగన్నాథం, గంధం శ్రీనివాసరావు, చావల రంగయ్య, యద్దనపూడి రాములు, గరికపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు



**అమలాపురం ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)**గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టాన్ని పటి ష్టంగా అమలు చేయాలని ఇంచార్జి జిల్లా రెవెన్యూ అధికారి కొత్త మాధవి అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వైద్యాధికారులు పి సి పి ఎన్ డి టి కమిటీ సభ్యులను ఆదేశిం చారు. సోమవారం ముమ్మిడివరంలోని మహిక ఆసుపత్రి నందు స్థానిక భూపయ్య అగ్రహారం సాయి రవీంద్ర ఆసుపత్రి నందు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేసి లింగ నిర్ధారణ నిషేధిత చట్టం అమలు తీరుపై ఆరా తీశారు. హఆడ శిశువుల జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధా రణ పరీక్షల నిషేధిత (పీసీపీఎన్డీటి) చట్టాన్ని పటిష్టం గా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై పరీక్షలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ లింగ వివక్షతను పూర్తిగా రూపుమాపుతూ స్త్రీ పురుష నిష్పత్తి సమాన త్వాన్ని సాధించడం ద్వారా అన్ని విధాలుగా సమాజ హితానికి అవకాశాలు మెరుగు పడతాయన్నారు ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఇందుకు సంబం ధించి పీసీపీ ఎన్డీటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయా లని ఆమె ఆదేశించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని డేకాయ్ తనిఖీలు నిర్వహించి చట్టాన్ని ఉల్లం ఘించిన వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్ట ప్రకారం జరిమానాలు శిక్షలు అమలు చేస్తూ ప్రతి స్థాయిలో లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పగడ్బందీగా అమలు చేస్తూ లింగ మానత్వానికి పాటు పడాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిహెచ్ వి. భరత లక్ష్మి, వైద్యాధికారులు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన బార్లకు నోటిఫికేషన్ విడుదల

### జిల్లా వ్యాప్తంగా జనరల్ 39, గీత కార్మికులకు 4 బార్లు కేటాయింపులు.

**మచిలీపట్నం ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** నూతన మద్యం బార్ పాలసీ 2025-28 సంవత్సరాలకు గాను కృష్ణాజిల్లాలో 39 బార్లకు, ఈత కార్మికులకు నాలుగు బార్లకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఎక్సైజ్ కృష్ణాజిల్లా అధికారి జి గంగాధర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మద్యం బార్ పాలసీ విధానాన్ని వివరించారు. మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో 10 బార్లను, గుడివాడ మున్సిపాలిటీ 10, తాడిగడప మున్సిపాలిటీ 10, పెడన మున్సిపాలిటీ 1, మంగినపూడి గ్రామం 1, అవనిగడ్డ 2 కేటాయించారని అలానే గీత కార్మికులకు మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప2 బార్ కేటాయించారని అన్నారు. లైసెన్స్ ఫీజు 50 వేల కన్నా తక్కువ జనాభా ఉన్న వాటికి 35 లక్షలు, 50 వేల నుండి ఐదు లక్షల వరకు జనాభా ఉన్నవాటికి 55 లక్షలు గా నిర్ధారించారు. ప్రతి అప్లికేషన్ కు 5,10,000 రూపాయలను చెల్లించాలని, ఆన్లైన్లో కానీ జిల్లా కార్యాలయంలో అప్లికేషన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బార్ కు దరఖాస్తులు జనరల్ కేటగిరీకు ఆగస్టు 20వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్లై చేసుకోవాలని, వాటిని ఆగస్టు 28వ తేదీన ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం మీకోసం హాల్ నందు డ్రా ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు.గీత కార్మికులకు సంబంధించి అప్లికేషన్ చివరి తేదీ ఆగస్టు 29 సాయంత్రం ఐదు గంటల వరకు 30వ తేదీ డ్రా ద్వారా ఎంపిక చేస్తామని అన్నారు. ఈసారి ముఖ్యంగా డ్రాలో బార్ వచ్చిన వారు లైసెన్స్ ఫీజులు ఏడాదికి ఆరు ఇన్స్టాల్మెంట్ ద్వారా కట్టుకోవచ్చని, సెప్టెంబర్ 1 తేదీ నుండి



నూతన బార్లు అమల్లోకి వస్తాయని ఉదయం 10 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు బార్ వ్యాపారం నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ఒక్కొక్క బార్ కు కనీసం నాలుగు అప్లికేషన్స్ వస్తే డ్రా ద్వారా ఎంపిక చేస్తామని లేని ఎడల సంబంధిత అధికారుల సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వివరాలకు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## ధైర్యశాలి,మహెూన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎంపీపీ రామిశెట్టి



**ముదినేపల్లి ఆగష్టు 18 (వార్తా ప్రభ)** ముదినేపల్లి లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ముదినేపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఎంపీపీ మాట్లాడుతూ.రాచరిక వ్యవస్థపై పాపన్నగౌడ్ ఎదురుతిరిగాడని, వారిని ఎదురించి గోల్కొండ కోటను జయించి శిస్తులను ఆపివేయించాడని,పేద ప్రజల సంక్షేమం కొరకు ఆయన శ్రమించాడని అన్నారు.అటువంటి మహెూన్నత వ్యక్తి.సర్వాయి పాపన్న గౌడ్ ఒక కులానికే కాకుండా పేదల పక్షాన నిలిచిన వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమా నికి. ముఖ్యఅతిథి పెడన ఎంపీపీ.. అచ్యుత రావు,సీనియర్ నాయకులు,ఈడే వెంకటేశ్వరావు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు (అల్లూరు గ్రామం సర్పంచ్ )శీలం రామకృష్ణ, కలిదిండి మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బత్తిన కిషోర్,మర్రివాడ సుధాకర్ రెడ్డి, ముదినేపల్లి -1 ఎంపీటీసీ సభ్యులు జంపాన కోటయ్య, ఈడే ఉమా, గంటా కోటేశ్వరరావు, మంగినేని బాబ్జి, శౌంతి చిన్న, పరసా ఏసురాజు, సురేష్, మీసాల రామకృష్ణ, పుట్టి కొండా, కాగిత హేమంత్,పెయ్యేరు వైస్ సర్పంచ్, దివి సతీష్,మంగినేని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి - నిండు ప్రాణాలను కాపాడండి

***స్టూడెంట్ నేషన్ కార్యదర్శి త్రివిక్రమ్ రెడ్డి***
***స్టూడెంట్స్ నేషన్ రెండవ మెగా రక్తదాన శిబిరం***
***విజయవంతం : ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాధముని రెడ్డి***






**తిరుపతి :ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్తూ స్టూడెంట్ నేషన్ ఆధ్వర్యంలో, తిరుపతి రోటరీ క్లబ్ సంయుక్తంగా, శ్రీవారి నగరంలోని ఎస్వీమ్స్ మరియు రుయా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ మద్దతుతో, అన్నమాచార్య కాలేజ్, తిరుపతిలో స్టూడెంట్ నేషన్ రెండవ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరానికి అన్నమాచార్య ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. నాధముని రెడ్డి ముందడుగు వేసి అవకాశం కల్పించడమే కాకుండా, స్వయంగా శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో రక్తదానం పై చైతన్యం నింపారు.డాక్టర్ సి. నాధముని రెడ్డి మాట్లాడుతూ "ఇప్పటి రోజుల్లో రక్త అవసరం ఒక గొప్ప సవాలుగా మారింది. రహదారులపై జరిగే ప్రమాదాలు అనేక కుటుంబాల కా లక్రమంలో కొన సాగుతున్న ఆనందాలను క్ష ణాల్లో చిదిమేస్తున్నాయి. అలాంటి సమయంలో రక్తదానం ప్రాణాలను కాపాడగల గొప్ప ఆయుధం. కాబట్టి, రక్త అవసరం ఉన్న ప్రతీ సందర్భంలో విద్యార్థులు ఫ్రంట్లైన్ వారియర్లా ముందుకు రావాలి. రక్తదానం ద్వారా సమాజానికి సేవ చేస్తే, అదే నిజమైన దేశసేవ అవుతుంది" అని తెలిపారు.స్టూడెంట్ నేషన్ తరపున అధ్యక్షురాలు సాయి హర్షిణి, కార్యదర్శి త్రివిక్రమ్ రెడ్డి, గవర్నర్ నవ్యశ్రీ రెడ్డి మార్గదర్శకత్వంలో వాలంటీర్లు పుష్కర్, ప్రవీణ్ కుమార్, ప్రణవ సాయి, హర్షిత, విష్ణు, బుర్హాన్, నవ్య సాయి, చంద్రనేత్రి, అభినవ్, క్రాంతి కుమార్, సుధర్శన్, సహితి, జోష్ణ, జాహ్నవి, పావని, జోగేందర్, బిందు సాగర్, ప్రభావలిక, రోషిణి, స్వాతి కృషితో శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 200 మందికి పైగా రక్తదాతలు రక్తదానం చేసి మానవతా విలువలను నిలబెట్టారు.ఇక రోటరీ క్లబ్ నుండి అధ్యక్షుడు కె. రాజేంద్ర చెట్టి, కార్యదర్శి ఎం. శ్రీకాంత్ రెడ్డి, ఖజాంచి డాక్టర్ కె. నాగేంద్ర కుమార్, మాజీ అధ్యక్షుడు సోము రవి లాంటి కీలక నాయకుల సహకారం ఈ శిబిరాన్ని మరింత అర్థవంతం చేసింది.స్టూడెంట్ నేషన్ అధ్యక్షురాలు సాయి హర్షిణి మాట్లాడుతూ "మా లక్ష్యం విద్యార్థి సమాజాన్ని సామాజిక మార్పుకు వేదికగా మార్చడం. ఈ రక్తదాన శిబిరం ఆ దిశగా ఒక అర్థవంతమైన అడుగు. 200 మందికి పైగా దాతలు ముందుకు రావడం మా బృందం కృషికి నిదర్శనం" అని అన్నారు.ఈ శిబిరం విద్యార్థుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచి, సమాజంలో రక్తదానంపై అవగాహన పెంపొందించడంలో గొప్ప మైలురాయిగా నిలిచింది.

## ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో హర్షాతిరేకాలు..!



**కోడూరు, ఆగష్టు 18 (వార్తా ప్రభ) :**ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కోడూరు అవనిగడ్డ రోజు ప్రయాణించే, మహిళా ఉద్యోగులు విద్యార్థిని లు నెలవారీ ఖర్చులు ఆదా అవుతాయని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుకగా ఏపీ ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించిన సంగతితెలిసిందే. ఇందులో భాగంగా గుర్తింపు కార్డు చూపిస్తే కండక్టర్లు జీరో ఫర్ టికెట్ ఇస్తున్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం వాటిని అమలు చెయ్యడం అభినంద నియ్యం అని మహిళలు కొని యాడుతున్నా రు.

## తొలిసారి గా ఢిల్లీలో టిడిపిపి కార్యాలయానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్

***టిడిపి,జనసేన ఎంపీలతో కలిసి స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్***



**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించేందుకు ఢిల్లీకి విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం తొలిసారిగా తెలుగుదేశం పార్లమెంటు పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈసందర్భంగా సహచర టిడిపి, జనసేన ఎంపీలతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతం పలికారు. అలాగే కేంద్ర పౌర విమానాయశ శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మంత్రి నారాలోకేష్ కి స్వాగతం పలికటంతో శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రజలు ఇబ్బందులు పడకుండా వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించండి

***విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు***




**విజయవాడ పశ్చిమ ఆగష్టు 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా ఫార్చ్యూన్ మురళి పార్క్ రోడ్, మదర్ తెరిసా జంక్షన్, పినమనేని పాలీ క్లినిక్ రోడ్, టిక్కిల్ రోడ్, జమ్మిచెట్టు సెంటర్, సాంబమూర్తి రోడ్ మ్యూజియం రోడ్డు ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షపు నీటి నిలువలు ఎక్కడ లేకుండా మొన్సూన్ రెస్పాన్స్ టీం, అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా వ్యర్థాలు ఉన్నచో శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించాలని ఇంటింటి సేకరణ ఖచ్చితంగా జరగాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి ధర్నా చౌక్ లో గల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. త్రాగునీటి, వాడుక నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం రాకూడదని పారిశుధ్య నిర్వహణ కచ్చితంగా జరగాలని అధికారులను ఆదేశించారు.

## శిరీష ఆక్వా విర్బ్యాక్ కంపెనీ సహాయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ బహుకరణ.



**కైకలూరు ఆగష్టు 18 (వార్తా ప్రభ)** కైకలూరు మండలం, సీతనపల్లి గ్రామం సీతనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, శిరీష ఆక్వా సీతనపల్లి విర్బ్యాక్ కంపెనీ వారి సహకారంతో ఆర్వో వాటర్ ప్లాంట్ బహుకరించారు.మంచి మనసుతో హాస్పటల్ కు వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సౌకర్యార్థం వాటర్ ప్లాంట్ బహూకరించారు.ఫణీంద్ర కుమార్ మార్కెటింగ్ మేనేజర్, సత్యనారాయణ,రీజనల్ మేనేజర్, సుబ్బారావు ఏరియా మేనేజర్ సహకరించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే. అన్నపూర్ణ మాట్లాడుతూ ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ మోహన్,కాజా రమేష్ చంద్ర, గ్రామ సర్పంచ్ సిహెచ్ పద్మావతి, గ్రామ పెద్దలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## మేడేపల్లి సతీష్ మాతృమూర్తికి నివాళులర్పించిన దూలం వినయ్.

**ముదినేపల్లి ఆగష్టు 18 (వార్తా ప్రభ)** వైసీపీ నాయకులు దూలం వినయ్ ముదినేపల్లి మండలం,పెదపాలపర్రు లో వైఎస్ఆర్సిపి నాయకులు మేడేపల్లి సతీష్ మాతృమూర్తి వరలక్ష్మి స్వర్గస్తులు కాగా,వారి స్వగృహమునకు కుటుంబ సమేతంగా వెళ్లి వారి భౌతిక కాయానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితోపాటు వైయస్సార్సీపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి%డ% ముదినేపల్లి మండలం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ,రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి గంటా సంధ్య,కోటేశ్వరరావు,ఈడే వెంకటేశ్వరావు,జిల్లా అధికార ప్రతినిధి మొట్రూ ఏసుబాబు,జిల్లా బి. సి సెల్ ఉపాధ్యక్షులు బత్తిన కిషోర్,జిల్లా పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి శీలం రామకృష్ణ, జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజా నాగు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు రాచూరి కుమార్,కన్నా బాబు,గంటా శ్రీకాంత్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# ఆదివాసీ హక్కుల పోరాట సంఘీబావ వేధిక ఆధ్వర్యంలో 24 న వరంగల్ లో బహిరంగ సభ, ప్రదర్శన

- కాల్పుల విరమణ ప్రకటించి, శాంతి చర్చలు జరపాలని జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతల డిమాండ్.
- కార్పొరేట్ ప్రయోజనాలకోసమే కగార్ పేరుతో ఆదివాసీల నిర్మూలన, మావోయిస్టుల ఏరివేత అని స్పష్టం చేసిన నేతలు
- పీఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన జరిగిన పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ

**జవహర్ నగర్, ఆగస్టు 18:(వార్త ప్రభ)**మధ్య భారతదేశంలోని దండకారణ్యంలో మావోయిస్టు ఏరివేత పేరిట జరుగుతున్న ఆదివాసి నిర్మూలనను మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పోలీసు, మిలటరీ బలగాలు కగార్ పేరుతో జరుపుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, మాస్ లైన్, న్యూడెమోక్రసీ, బీఎస్పీ పార్టీలతోపాటు ప్రజాసంఘాలకు చెందిన నేతలు సోమవారం రోజు డిమాండ్ చేశారు. పీఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత అధ్యక్షతన 2025, ఆగస్టు-18, మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ లోని బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్ విగ్రహాల ముందు పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈనెల 24 న వరంగల్ లోని అంబేద్కర్ భవనంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ అనే అంశాలపై జరిగే బహిరంగ సభకు తరలి రావాలని టిజేఎస్ బి.అంజినేయులు, సిపిఎం శివన్నారాయణ, బీఎస్పీ బిర్రు యాకస్వామి, సిఎంఎస్ జయ, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ స్వరూప, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి ఎం.డి.పాషామియా, క్రాంతి కళాబృందం వెంకటాచారి, టిపిఎఫ్ రాంబాబు, పిడిఎం రవి, పికెఎం జాన్, ఎమ్మార్పీఎస్ శివ, బీసి సంఘం వడ్డెర నర్సన్న పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక, ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగ, చట్టబద్ధమైన ప్రజాస్వామ్య పరిపాలన ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. దీనికి భిన్నంగా బీజేపీ మోడీ, షాలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 7 లక్షల కోట్ల విలువైన 28 రకాల అటవి ఖనిజ సంపదలను బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబట్టెందుకు జరుగుతున్న కుట్రకు ఆదివాసి గిరిజన ప్రజలు అడ్డుగా ఉన్నారని, అందుకేవారి హక్కులను కాలరాచి, వారి అవాసాల నుండి బలవంతంగా తరిమేస్తున్నారని గుర్తుచేశారు. ఈ కుట్రకు వ్యతిరేకంగా అటవి హక్కుల పరిరక్షణకు, ఆదివాసుల మనుగడ కొరకు పోరాడుతున్న మావోయిస్టులను, ఆదివాసులను చంపడమే లక్ష్యంగా చేసుకొని జరుపుతున్న మారణహోమం పట్ల వివిధ వర్గాల ప్రజా సమూహాలలో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చల డిమాండ్ ను గుర్తించాలని కోరారు. కాల్పుల విరమణ ప్రకటించి, ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని 24 న జరుగుతున్న వరంగల్ సభను, ఆతర్వాత జరిగే ప్రదర్శనను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఇప్పటికే 600 పైగా ఎన్ కౌంటర్ల పేరుతో మావోలు కంటే ఆదివాసులే ఎక్కువగా మరణించారని పేర్కొన్నారు. వీటిపై సుప్రీం కోర్టు జడ్జీచేత న్యాయ విచారణ చేపట్టి, బాద్యులైన పోలీసు, మిలటరీ అదికారులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం సజీవంగా ఉంటుందని తెలియజేశారు. ఈపై కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, వికలాంగుల సంఘాల నాయకులు మోనార్క్ దుర్గాప్రసాద్, మబ్బుబాలు, ముస్లిం కమిటీ టి.కాలేషా, మోఇన్, గౌస్, సైయద్, ముబషీర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# అన్నదాతల కొండగా నిలవాలి

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**మూలపాడు సొసైటీ త్రిసభ్య కమిటీ బాధ్యతల స్వీకరణ.**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18.(వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నదాతలకు మెరుగైన సేవలందించాలని పీఏసీఎస్ త్రిసభ్యకమిటీకి మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు పీఏసీఎస్ చైర్మన్ గా గరికపాటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులుగా బర్రె ఏడుకొండలు, నూనావత్ బేబీ సోమవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆశయాల మేరకు సొసైటీలోని రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రైతులకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ తో పెట్టుబడి సాయం అందజేసినట్లు పేర్కొన్నారు. సొసైటీని ఆర్ధికంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. రైతులకు అండగా ఉండాలన్నారు. మూలపాడు గ్రామస్తులు, రైతులు పూలు వెదజల్లి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదుకు ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల సీతారామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకి నాగరాజు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక చవితి నవరాత్రుల వేడుకలు ప్రశాంతంగా జరుపు కోవాలి

**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి**



**కూకట్ పల్లి ఆగస్టు 18 (వార్తాప్రభ)**కూకట్ పల్లి మున్సిపల్ మరియు కూకట్ పల్లి పోలీస్ అధికారులు వినాయక మండపాల గురించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్ పల్లి సిఐ పీ.వీ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్ కె.ఎన్.ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఏర్పాటు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మడపాల దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ప్రతిరోజు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అదేవిధంగా నిమజ్జనం రోజు కాలనీలో విద్యుత్ వైర్లు వేలాడటం వలన కరెంటు షాటు కొట్టే ప్రమాదం ఉంటుంది విద్యుత్ అధికారులకు వైర్లు నిమజ్జనం రోజు వైర్లు తగలకుండా చూడవలసిందిగా విద్యుత్ అధికారులకు తెలియజేశారు. వివిధ డిపార్ట్మెంటు అధికారులకు నిమజ్జనం రోజు ఆర్గనైజర్స్ కు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కూకట్ పల్లి సిఐ వెంకట సుబ్బారావుకి ఎస్సై చంద్రశేఖర్ కి అధికారులకు ప్రత్యేక అభినందనలు జై పురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు జి ప్రసాద్ ఉత్తం చౌదరి సూర్యనారాయణ వినాయక యూత్ కమిటీ సభ్యులు నందు రిత్విక్ రోహిత్ సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరుకు భారీవరద

## ఆందోళనలో రైతులు.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 18( వార్త ప్రభ )** తెలంగాణ ప్రాంతం ఖమ్మం, వరంగల్, జిల్లా లల్లోభారీగా కురు స్తున్న వర్షాలకు మున్నేరుకు భారీగా వరద చేరింది, దీని తో పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద ఎవరూ మున్నేటి లోకి వెళ్లకుండా మండల తహసీల్దార్ శాంతి లక్ష్మి రెవిన్యూ సిబ్బంది ఆలయ అధికారులు తో గేట్లు మూయించారు. ఆలయానికి చెందిన పైప్ లై న్ వరదకు కొట్టుకు పోవడంతో బోరుబావి ద్వారా ట్యాంకర్ కు నీరు ఎక్కించి భక్తులు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు చెప్పటారు,మునేరు వరద నీరు ఇంకా పెరిగితే ఇప్పటి కీ తువ్వా కాలువ గండ్లు పూడ్చక పోవడం తో వరద నీరు పొలాల ను గత ఏడాది మాదిరిగానే ముంచేస్తూ తాయని రైతు లు ఆందోళల వ్యక్త పరుస్తున్నారు, ఇప్పటికి పొలాల గుండా నీరు కొద్దిగ ప్రవహిస్తూనే వుంది, మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వార్తలు వస్తుండం తో రైతు లు ఆందోళనలో ఉన్నారు.

# అకస్మిక తనిఖీలు చేసిన తాసిల్దార్ శాంతి లక్ష్మి...



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 18( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గ్రామంలో ని మక్కపేట పోవు రహదారి పక్కన ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ కో-ఆపరేటర్ సొసైటీ, ఇండియన్ ఆయిల్ కంపెనీ పెట్రోల్ బంకు నీ అలాగే స్థానిక మెడికల్ షాపులు మండల తహసీల్దార్ శాంతిలక్ష్మి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు నష్టం కలుగకుండా క్వాలిటీ మెయింటైన్ చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దేశం కోసం చంద్రబోస్ చేసిన సేవలను స్మరించుకుంటూ స్మార్ట్ ప్యానెల్ పై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారత దేశాన్ని దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేయడానికి అవిశ్రాంతంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. నేతాజీ పేరు వింటేనే రక్తం ఉప్పొంగుతుందన్నారు. 1943లోనే అండమాన్ దీవుల్లో మొదటిగా దేశ స్వాతంత్ర్య పతాకాన్ని ఎగురవేసిన సుభాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారి వెన్నులో వణుకు పుట్టించిన మహా సాహసి అని వివరించారు.

# 20న పేటమిట్ట లో బహుళ కంపెనీలతో మెగా జాబ్ మేళా

**తిరుపతి :ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ మరియు సీడప్ సంయుక్త ఆధ్వర్యంలో, ఆగస్టు 20 (బుధవారం) నాడు పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో గల అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో బహుళ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్టు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ, "నిరుద్యోగ యువత ఈ అపూర్వమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పూతలపట్టులో జరుగుతున్న ఈ జాబ్ మేళా స్థానిక యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది" అన్నారు. ఈ జాబ్ మేళాలో 25 ప్రముఖ కంపెనీలు పాల్గొంటారని పదో తరగతి నుండి ఎంబీఏ వరకు చదివిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం నాగరత్న: 8520048041, లోకేష్: 9963561755 నెంబర్లకు సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

# విద్యార్థుల కు ప్లేట్స్, వాటర్ బాటిల్సు పంపిణీ.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 18( వార్త ప్రభ)** పెనుగం చిప్రోలు మం డలం లో ని అనిగం డ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల( హెచ్ డబ్ల్యూ) నందు విద్యార్థు లకు ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అనిగండ్లపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకట దుర్గ ఐక్య శ్రీ వాళ్ళ పాప పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. హెచ్ ఎమ్ శెట్టిపోగు రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఐక్యశ్రీ మేడం ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి రావాలని సమాజం పట్ల బాధ్యత కల్గి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నివ్వాలని కోరారు. అనంతరం విద్యార్థులకు చాక్ లెట్స్, స్వీట్స్ పంచారు, కార్యక్రమం లో బియ్యాల రామారావు మాస్టర్, ఇంజనీర్ కత్తిక గోపిక్రిష్ణ, టీచర్ అంకమ్మ ఎస్ ఎమ్ సి సభ్యులు కోట శాంతమ్మ, కొమ్ముకూరి మరియమ్మ పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ డైరెక్టర్గా కొండా నాగేశ్వరరావు



**కంకిపాడు ఆగస్టు 18 (వార్తా ప్రభ, ప్రతినిధి)**కంకిపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండా నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ డైరెక్టర్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టర్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం లో పాల్గొని నియమక పత్రాన్ని అందుకున్నారు, ఈ సందర్భంగా కంకిపాడు ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి, టిడిపి నాయకులు చిత్తూరు నాగేశ్వరరావు, గోగినేని రమణ, పులి శ్రీనివాస్ రావు, వణుకురి విక్రమ్, జయ, రాజా, వెంకట్ నాగేశ్వరరావు, చలవాది రాజా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావుని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# దొంగతనం కేసులో నిందితుడికి మూడేళ్లు జైలు శిక్ష

**జి.కొండూరు:ఆగష్టు 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** దొంగతనం కేసులో నిందితుడిగా ఉన్న బండ సంపత్(34) కు మూడేళ్లు జైలు శిక్ష విధిస్తూ మైలవరం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ యం.శైలజ సోమవారం తీర్పు నిచ్చారు. నిందితుడు బండ సంపత్ జి.కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నంపాడు గ్రామానికి చెందిన వ్యక్తి. ఇదే గ్రామానికి (సున్నంపాడు) చెందిన మహమ్మద్ ఖాసిం గత ఎడాది అనగా 7-9-2024 తేదీ రాత్రి వేళ ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు తమ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని రెండు జతల పట్టీలు,8 గ్రాముల బంగారు చెవి దిద్దులు మరియు నగదు దొంగిలించినట్లు పిర్యాదు రాగ దీనిపై జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 184/ 2024 %బ/ం% 331 (4),305 బిఎన్ఎస్ సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ ఫైల్ చేశామని ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ముద్దాయిని అరెస్ట్ చేసి దొంగిలించిన వస్తువులను రికవరీ చేసి ముద్దాయిని జైలుకు పంపడం జరిగిం దన్నారు. సదర్ కేసులో సాక్షులను విచారించి సాక్షులు చెప్పిన సాక్షాన్ని పరిగణలోకి తీసుకొని మైలవరం జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బండ సంపత్ ను నిందితుడిగా పరిగణిస్తూ ఆగస్టు 18 వ తేదీ సోమవారం జడ్జి యం. శైలజ నిందితుడికిమూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన బి.కృష్ణ కిషోర్ వాదనలు వినిపించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రొవ్వత్తుల ర్యాలీ




**జగ్గయ్యపేట ఆగష్టు 18 (వార్తప్రభ)**పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశం లో ఎన్డిఏ కూటమి దొంగఓట్లు (ఓట్ చోరీ) ద్వారా అధికారం లోకి వచ్చిన తీరు గుర్తించిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈసీ కి వ్యతిరేకం గా చేస్తున్న పోరాటం నకు మద్దత్తు గా పీసీసీ అధ్యక్షులు వైస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం సోమవారం స్థానిక నాయకులు తో కలసి క్రొవ్వత్తుల ర్యాలీ చేపట్టిన ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మరియు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ కర్నాటి అప్పారావు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొంగ ఓట్లతో గద్దెనెక్కిన నరేంద్ర మోడీ, బీజేపీ వారి మిత్రపక్ష ఎన్డీఏ (ఎన్డిఏ)కూటమి ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సరి అయిన సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ కర్నాటి అప్పారావు లు మాట్లాడుతూ అధికార పార్టీతో ముఖ్యంగా మోడీ అమిత్ షా లకు కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కు అయిన్ది అని, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం. దేశంలో ప్రకంపనలు సృష్టించిందని. 'ఒకే వ్యక్తి - ఒకే ఓటు మా పోరాటం' అని,అధికార పార్టీతో కుమ్మక్కైన ఎన్నికల సంఘం (ఈసీ) పారదర్శకత లేకుండా ఓట్లను తొలిగించిందని ఆరోపిం చారు. ఓటర్ల కన్నా పోలింగ్ శాతం పెరగడం, సాయంత్రం 6గంటల తర్వాత పోలింగ్ శాతం చెప్పకపోవడం,సీసీ ఫుటేజీ కోరినా ఇవ్వ కపోవడం వంటివి. ఎన్నికల సంఘం అక్రమాలకు నిదర్శనమన్నారు. అక్రమార్కులను శిక్షించాలని రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి మద్దత్తు గా ప్రజలు కూడా మాతో ఈ పోరాటం లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు సీనియర్ నాయకులు రేపాలా మోహన్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి వీరభద్ర రావు, పెనుగంచిప్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లజాల ధనుంజయ రావు , వత్సవాయి మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరావు , బ్లాక్ వన్ అధ్యక్షులు సన్నే రామారావు, మైనారిటీ నాయకులు అజీజ్, ఎస్టీ సెల్ నాయకులు సీమసర్తి శ్రీనివాస్, ఎస్ డి ఖాజా, అన్నేపాక వెంకటేశ్వర రావు,బంక ప్రభాకర్, క్రిష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలర్ల లకు శిక్షణ తరగతులు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్స్ విధులు,నిధులు అనే అంశంపై సోమవారం నాడు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ సాయిబాబా పాల్గొని ప్రసంగించారు. కౌన్సిలర్లు నిర్వహించాల్సిన విధులు, నిధుల వినియోగం పై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం సాయిబాబు ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు,వైస్ చైర్పర్సన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, ఇతర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఏ సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటా- ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు ఆగస్టు 18 (వార్తా ప్రభ, ప్రతినిధి)** ప్రభుత్వం నుంచి గ్రామాలకు ఏ సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో వ్యవసాయ సహకార సంగం అధ్యక్షులుగా ఎంపికైన వల్లభనేని రాంబాబు, సభ్యులు కొణతం నాగమణి, లాం రమేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పాల్గొని అధ్యక్షులు మరియు సభ్యులు చేత ప్రమాణస్వీకారాన్ని చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోడే ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ముందుగా తెలుగుదేశం, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు డీజే, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా ఆహ్వానం పలికి సుమారు 76 లక్షల నిధులతో గ్రామాలలో నిర్మించిన సిసి రోడ్లును ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కళ్యాణి, సర్పంచ్ సి.హెచ్. సురేష్, ఉప సర్పంచ్ కంచర్ల చిన్ని, ఉయ్యూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కొండ ప్రవీణ్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు తుమ్మల జగదీష్, జనసేన నియోజకవర్గ నాయకులు ముప్పా రాజా, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు 1,70,000 రూపాయలు ఉపకార వేతనాలు







**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రిటైర్డ్ ప్రిన్సిపాల్ డివి రమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు , ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ పోలవరపు కళ్యాణ్ చక్రధర్ ,ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వీరమాచనేని స్వరాజ్యం,వీరమాచనేని శ్రీదేవి, హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ చక్రవర్తి, బాపులపాడు మండల విద్యాశాఖాధికారి రాం బాలసింగ్, జిల్లా ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు కొల్లి జగదీశ్వరరావు, అక్కినేని రాఘవేంద్ర రావు , హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ రెడ్డి నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాపాడాలని నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. మానవతా చైర్మన్ మారుబోయిన కోటేశ్వరావు మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉన్నతమైన శిఖరాలను అందుకోవాలని తెలియజేశారు. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పంచకర్ల చక్రవర్తి మాట్లాడుతూ పేద విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఎప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు, కానుమోలు, ఆరుగొలను, రేమాల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొని తమ సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 37 మంది విద్యార్థులకు 1,70,000/- రూపాయలు ప్రోత్సాహక బహుమతులు,అబ్దుల్ కలాం జీవిత చరిత్ర పుస్తకం, ప్రశంసా పత్రాలు అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సంగోజు వెంకట చలపతి రావు వీరమాచనేని బుజ్జి , ముత్యాల సువర్ణరాజు, గొట్టాపు వాసుదేవరావు నీలం శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ఘనంగా బొమ్ములూరు పి.ఏ.సి.ఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.. ● నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము...



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి అన్నదాతకు అన్ని విధాలా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరు గ్రామ పి.ఏ.సి.ఎస్. కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది. కమిటీ చైర్మన్ గా గుత్తా సుబ్రహ్మణ్యేశ్వరరావు, డైరెక్టర్లుగా అవ్వారు రాంపండు, మరిది నాగరాజు లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. పూలమాలలతో వారిని అభినందించారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగ అభ్యున్నతికి కృషి చేయాలంటూ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే రాము సూచించారు. రాష్ట్రంలో రైతాంగ సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, గుత్తా చంటి, లింగం నాగ భూషణం, సొంటి నాగేశ్వరరావు, బొబ్బ శ్రీను, నందమూరి సుధాకర్, గంగాధర్, టీడీపి నవీన్, సొంటి గంగాధర్, సంగటి డాక్టర్ బాబు, బుర్ర సుబ్బారావు, గుత్తా జగదీష్, ఉప్పులూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధనకై 25న మహాధర్నా !

● గుడివాడ ఎన్జీవో హెూం నందు మహాధర్నా గోడపత్రికలు ఆవిష్కరించిన సంఘ నేతలు..



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం పాత పెన్షన్ సాధన కై ఆగస్టు 25న న విజయవాడ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమం ను జయప్రదం చేయాలని డీఎస్సీ -2003, ఉపాధ్యాయుల ఫోరం తరపున ఉమ్మడి కృష్ణాజిల్లా పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గుడివాడ ఎన్జీవో హెూం నందు జిల్లా ఎన్జీవో అధ్యక్షులు, సెక్రటరీ ఎస్.కె ఫరీద్ భాష, బి రాజేంద్రప్రసాద్, యుటిఎఫ్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు నీలం ప్రభాకర్, ఎస్టియు కృష్ణజిల్లా అధ్యక్షుడు డి చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏ.వి వరలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు జి రాజారావు, మేడ శ్రీనివాసరావుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ కొమ్మనబోయిన లక్ష్మి శ్రీనాథ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం (సిపిఎస్) అమలు తేది 01-09-2004కు ముందు నియామక నోటిఫికేషన్లు విడుదలై 01-09-2004 తదుపరి నియామకం జరిగి సిపిఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా ప్రభుత్వ పెద్దలకు అనేక ప్రాతినిధ్యాలు చేసినాము. కానీ ప్రభుత్వం ముందడుగు వేయని కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల రాష్ట్ర ఫోరం సమావేశంలో ఉద్యమ కార్యాచరణకు పిలుపునిచ్చినాము. ఇందులో భాగంగా ఆగస్ట్ 25న విజయవాడ ధర్నా చౌక్ సెంటర్ నందు పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. గుడివాడ ఎన్జీవో సెక్రటరీ చోడగిరి బి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు భారతదేశంలో మెమో 57 ప్రకారం 16 రాష్ట్రాల్లో పాత పెన్షన్ పునరుద్ధరించారు. అక్షర క్రమంలో ముందు ఉన్న ఆంధ్రప్రదేశ్ మాత్రం పాత పెన్షన్ అమలు కై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని ముగ్గురు ఐఏఎస్ అధికారులకు మెమో 57 ప్రకారం ప్రభుత్వమే పాత పెన్షన్‌ను పునరుద్ధరించిన సంగతి మనందరికీ తెలిసిందే. ఒకే రాష్ట్రంలో అత్యున్నత హెూదాలో ఉన్న అధికారులకు ఒక న్యాయం దిగువ స్థాయిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక న్యాయం సరైనది కాదని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తక్షణం స్పందించి మన రాష్ట్రంలో ఉన్న 11000 మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ప్రకారం పాత పెన్షన్ ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం జిల్లా కన్వీనర్ జి జయరాజు, ఫోరం సభ్యులు ఎస్ జయ శ్రీ, కే కృష్ణకాంత్, ఆర్ జగదీష్, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘ అధ్యక్షునిగా వీరమాచినేని కృష్ణ ప్రసాద్ ప్రమాణ స్వీకారం



**విస్సన్నపేట,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి సహకార సంఘ చైర్మన్ వీరమాచినేని కృష్ణ ప్రసాద్ ప్రమాణస్వీకారం నిర్వహించారు. రైతులకు సొసైటీ ద్వారా సబ్సిడీ ఎరువులు విత్తనాలతో పాటు మరియు ఇతర రుణాలు కూడా అందిస్తామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని), తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఆశయాలకు అనుగుణంగా రైతన్నలకు సేవలందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు ( బద్దే ), డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ గిరిబాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం డైరెక్టర్ గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య ) విస్సన్నపేట సహకార సంఘ చైర్మన్ కంభంపాటి బద్రీనాథ్, తెల్లదేవరపల్లి గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతులు, తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి నాదెళ్ల నాగమణి సత్యనారాయణ దంపతులు, టిడిపి యూత్ నాయకులు విసన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనుమోలు శివ బాజీ, తాత కుంట్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులపాక శ్రీనివాసరావు, మారెమండ సర్పంచ్ నందమూరి శ్రీరామచంద్ర, మేడ రాజశేఖర్ తాతకుంట్ల ఎస్సీ నాయకులు రంగారావు, ధమాలపాటి సాంబశివరావు, కర్నాటి చక్రవర్తి , మండల టిడిపి కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, పలగాని వెంకటేశ్వరరావు, రాయల వేణు, కలగర టిడిపి నాయకులు గరిమెళ్ళ భాస్కరరావు, రాయల వేణు, వీరమాచినేని శ్రీనివాసరావు, వడ్లమూడి మాధవరావు, తుమ్మలపల్లి అనిల్ కిలారి అప్పారావు, వడ్లమూడి సత్యనారాయణ, మువ్వ బాబు, గంటా రాజేష్ లక్కన బోయిన పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# వీ.కే.ఆర్ & వీ.యన్.బి ఇంజనీరింగ్ కళాశాలలో 'ఓరియెంటేషన్' ప్రోగామ్




**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక వీ.కే.ఆర్, వీ.యన్.బి అండ్ ఏ.జి.కె కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో సోమవారం జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కాకినాడ వారి నిబంధనలను అనుసరించి బి.టెక్ మొదటి సం॥లో చేరిన విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌ని కళాశాల సెక్రటరి మరియు కరస్పాండెంట్ వేములపల్లి కోదండ రామయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఉపన్యసిస్తూ నేటి యువతరం స్వయంకృత అపరాధాల ద్వారా తమ బంగారు భవిష్యత్తుని చేతులారా పాడుచేసుకుంటున్నారని, అలా జరగకుండా ఉండాలంటే ప్రతి విద్యార్థి సాంకేతిక విద్య మరియు జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. కళాశాల డైరెక్టర్ బి.కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల, కృషి, కార్య దక్షత, ఓరిమి, నిశిత పరిశీలన, ధైర్యము, క్రమ శిక్షణ ఉన్నట్లైతే నేటి విద్యార్థులు తమ చదువులో, ఆపై తమ విధి నిర్వహణలో మరియు జీవితంలో ఉన్నత స్థితికి ఎదగగలరని అన్నారు. ప్రిన్సిపాల్ డా. ఎస్.హెచ్.వి. ప్రసాదరావు కళాశాలలోని వివిధ బ్రాంచ్ ల విశిష్టత, క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, అత్యాధునిక డిజిటల్ గ్రంధాలయం, మెరుగైన విద్యాబోధన, కళాశాలలోని సౌకర్యాలు, మెరుగైన ప్రయోగశాలలు, క్రీడలు మరియు ప్రాంగణ ఎంపికల గురించి తమ ప్రసంగంలో తెలిపారు. ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎస్.నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు దేశ, విదేశాలలోని బహుళ జాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందారన్నారు. కార్యక్రమానికి వక్తగా ఎమ్.బి.ఏ ఫాకల్టీ సీ.హెచ్.శ్రావణి వ్యవహరించారు. ఎస్.ఎన్.వి.సుష్మిత వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో బీ.టెక్ మొదటి సంవత్సర సహాయ విభాగాధిపతి జి.శివ పావని, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ ఎం సి డైరెక్టర్ మున్నంగి శేషగిరిరావు ప్రమాణ స్వీకారానికి కూచిపూడి, కొమ్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిళ్ళ రాలీ





**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి బాపులపాడు మండలం పెరికీడు నుంచి గన్నవరం వరకు ఆదివారం ఉదయం తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. పాలకవర్గ సభ్యుడుగా నియమితులైన ఆర్.ఏ. పేట గ్రామానికి చెందిన రైస్ మిల్లు వ్యాపారి మున్నంగి శేషగిరిరావు (బాబురావు) కు మద్దతుగా టిడిపి యువనాయకులు కూచిపూడి కిషోర్, కాకులపాడు డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ ల ఆధ్వర్యంలో 250 ద్విచక్రవాహనాలు, పదికి పైగా కార్లు, ట్రాక్టర్లపై , డిజె సౌండ్ లతో ఉత్సాహంగా తరలి వెళ్లారు. పెరికీడులోని బాబూరావు రైస్ మిల్ వద్ద నుండి బాబూరావు వెంట ర్యాలీగా బయలుదేరి గన్నవరం వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, వేగిరెడ్డి పాపారావు, చిరుమామిళ్ల సూర్యం, చింతల వెంకట శివ అప్పారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైస్కూల్ ప్లస్ పాఠశాలలలో ఇంటర్ బోధనకు పిజిటిలను వెంటనే నియమించాలి

● అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు డిప్లొమెంట్ పద్ధతిలో పదోన్నతి కల్పించాలి.

● ఆర్థిక శాఖ అనుమతి ఉన్న దాదాపు 1852 పోస్టులలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి .

● ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**విజయవాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఇంటర్ విద్య ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా కొన్ని గర్ల్స్ హై స్కూల్ ప్లస్ లలో అధ్యాపకులు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి పొందిన 1752 పోస్టుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు డిప్లమెంట్ పద్ధతి ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బాలికల గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెంచడం కోసం ఏర్పాటుచేసిన గర్ల్స్ హై స్కూల్ ప్లస్ పాఠశాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సి ఉంటుందని వివరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 292 గర్ల్స్ హై స్కూల్ ప్లస్ లను కొనసాగించాలని కొన్ని హైస్కూల్ ప్లస్ లలో విద్యార్థులు ఎందుకు చేరలేదో సమగ్ర సర్వే నిర్వహించి ఆయా హై స్కూల్ అవసరమైతే అదనంగా ఎంపీసీ, బైపీసీ మరియు సిఇసి హెచ్ఈసి గ్రూపులను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలని పేర్కొన్నారు .

# ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా విద్య బోధనలు చేయాలి : ఎమ్మెల్యే రాము



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** రాష్ట్రస్థాయిలో ఉత్తమ బాలికల ఉన్నత పాఠశాలగ గుడ్లవల్లేరు మండలం అంగూరు బాలికల ఉన్నత పాఠశాల అవార్డు పొందడం పట్ల ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉత్తమ పాఠశాల అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగన్మోహన్రావు మరియు ఉపాధ్యాయ బృందం ఆదివారం ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని కలిశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 74 మంది ఉత్తీర్ణులు అయ్యారని.. వారిలో 71 మందికి ఫస్ట్ క్లాస్ వచ్చినట్లు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే రాముకు తెలిపారు. 571 మార్కులతో కతిజ తెహరా అనే విద్యార్థిని సైనింగ్ స్టార్ అవార్డు సాధించడంతో పాటుగా ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు అధ్యాపక బృందం తెలిపారు. నియోజకవర్గంలోని అంగులూరు పాఠశాల రాష్ట్రస్థాయిలోనే ఉత్తమ పాఠశాలకు ఎంపిక కావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. అంగులూరు బాలిక ఉన్నత పాఠశాల స్ఫూర్తితో నియోజకవర్గంలోని మరిన్ని పాఠశాలలు రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేల చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలోని విద్యావ్యవస్థ కొత్త పుంతలు తొక్కడమే కాకుండా విద్యార్థి లోకానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, అంగలూరు పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సొసైటీ అందుబాటులో ఉంటుంది ఎమ్మెల్యే కొలకపూడి



**తిరువూరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం ముష్టికుంట PACS చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గద్దె. అనిల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించే ఆర్థికంగా ఎదుగుదల చేయడమే సొసైటీ లక్ష్యం రైతు లేనిదే రాజ్యం లేదు రైతు లేనిదే వ్యవసాయం లేదు రైతు లేనిదే మనకు ఆహార భద్రత లేదు అన్ని సొసైటీలు రైతులకు అందుబాటులోకి ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# గ్రామసభకు రైతులు హాజరుకండి



**కోడూరు, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని పిట్టలంక గ్రామంలో మంగళవారం జరుగు గ్రామ సభకు రైతులు హాజరుకావాలని కోడూరు మండల ఇన్చార్జి తహసిల్దార్ సౌజన్య కిరణ్మయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిట్టలంక గ్రామంలో పూర్తయిన వ్యవసాయ భూముల తాజా రీ సర్వే ఆధారంగా తయారు చేయబడిన డ్రాఫ్ట్ అర్.ఓ.అర్. రికార్డు కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆమోదించారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం పిట్టలంక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 11:00 జరుగు గ్రామ సభకు భూ యజమానులు తప్పకుండా గ్రామ సభకు హాజరై, తమ తమ భూముల వివరాలను తాజా సర్వే అర్.ఓ.అర్. రికార్డులో రైతులు పరిశీలించుకోవాలని కోరారు.

# తల్లి జన్మనిస్తే రక్తదాత పునఃజన్మ నిస్తారు.. కొనకళ్ళ సీతయ్య



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ సోమవారం మండవల్లి మండలం మండవల్లి గ్రామ వాసి పల్లి రాణి వయసు 38 సంవత్సరాలు పెద్ద ఆపరేషన్ నిమిత్తం గుడివాడ ఏరియా హాస్పిటల్‌లో అడ్మిట్ కగా.. డాక్టర్లు బి పాజిటు రక్తము అర్జంట్‌గా కావాలని చెప్పినారు మూడు రోజులు ఎవరిని అడగాలో తెలియక ఆపరేషన్ అగినది ఈరోజు నాకు ఫోన్ చేసి వివరము చెప్పినది వెంటనే మా ట్రస్ సభ్యుడు ఏలూరు రోడ్డు శ్రీనివాస కట్ పీస్ యజమాని దేసు సురేష్ వెళ్లి రక్తదానము దానము చేసినారు ఆపరేషన్ అయినది పేషెంట్ కులాస సకాలంలో రక్తదానము చేసిన సురేష్ గారిని లక్ష్మి కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా కొనకొళ్ళ సీతయ్య మాట్లాడుతూ తల్లి జన్మనితె రక్త దాత పునజన్మ ఇస్తారు.. ప్రతి ఒక్కరూ రక్తదానము చేయండి ప్రాణాలు కాపాడండి అని పిలుపునిచ్చారు. కావున రక్తదానము చేయాలనుకునేవారు ఈ సెల్ నెంబరకు 93 46 33 49 54 సంప్రదించాలని కోరారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** స్థానిక ఉపద్రష్ట వారి సత్రంలో ఉపద్రష్ట ఫౌండేషన్ మరియు శ్రీత్యాగబ్రహ్మ వైభవ ప్రకాశసభ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సాయంత్రం పూజా కార్యక్రమం అనంతరం 6 గంటలకు ప్రఖ్యాత వేణు గాన విద్వాంసులు గురజ ద్రోణేంద్ర ఫణి కుమార్ వేణు గాన కచేరి ఆద్యంతం వీనుల విందుగాసాగింది. వీరు మోహన రాగ వర్ణంతో ప్రారంభించి, హంసధ్వని రాగంలో వాతాపి గణపతిం భజే, గానమూర్తి రాగంలో గానమూర్తే, మొదలైన పెక్కు కృష్ణ భగవానునిపై రచనల వేణు గానం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. చివరగా సిందుభైరవి రాగంలో వెంకటాచల నిలయం గానం చేశారు. ఈ కార్యక్రమానికి వయొలిన్ పై పెరవలి నంద కుమార్, మృదంగంపై మంగళగిరి శ్రీధర్, చక్కని వాద్య సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి శ్రీ త్యాగ బ్రాహ్మ వైభవ ప్రకాశ సభ అధ్యక్షులు ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి, చోడవరపు విజయ కుమార్, వేదాంతం రాధేశ్యామ్ మరియు పెక్కుమంది సంగీతాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గరిమిడి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నందిగామ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సోమవారం మండల పరిధిలోని అడవిరావులపాడు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికాకబడిన ప్రెసిడెంట్ గర్మిడి సురేష్ ను సౌమ్య శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు డోకిపర్రుకు మిస్ వరల్డ్ రాక...




**గుడ్లవల్లేరు,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రుకు మిస్ వరల్డ్ ఓపెల్ సుచాత చౌంగ్‌శ్రీతో పాటు మిస్ ఆసియా కృష్ణ గ్రవిడెస్, మిస్ వరల్డ్ గ్లోబల్ అంబసిడర్ సుధారెడ్డి రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్), సుధారెడ్డి ఫౌండేషన్ సంస్థల అధినేతలు పురిటిపాటి కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు సంయుక్తంగా నిర్వహించే రొమ్ము క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3గంటలకు 'పింక్ పవర్ రన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే స్థానిక భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని చెప్పారు.

# కృష్ణవరం లో జనసేన జెండా దిమ్మ ని ఆవిష్కరించిన అడపా దేవులు బాబు



**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి మండలం, కృష్ణవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన జనసేన పార్టీ జెండా దిమ్మను గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, అన్నదాన ప్రభువు అడపా దేవులు బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని అద్భుతమైన విజయాన్ని అందించారన్నారు. ప్రతి గ్రామంలో మూడు పార్టీల శ్రేణులు ఐక్యతతో పని చేసి అఖండ విజయాన్ని అందించారన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీల అమలు వేగవంతం చేశారన్నారు. జులై నెల నుంచే పెంచిన పింఛన్ రూ.4వేలు, ప్రకటించిన నాటి నుంచి మూడు నెలలకు రూ.వెయ్యి చొప్పున రూ.మూడు వేలు కలిపి మొత్తం రూ.ఏడు వేలను ప్రభుత్వ సిబ్బంది లబ్ధిదారుల ఇంటికి వచ్చి అందించారని ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్ల అభివృద్ధి త్వరలో ప్రారంభం అవుతుందన్నారు. అలాగే మహిళలకి ఉచితంగా బస్ లో ప్రయాణం చెయ్యడానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది అని అన్ని గ్రామాల్లో కూడా జనసేన గ్రౌండ్ వర్క్ చేసుకుంటు, బూత్ స్థాయి నాయకుల్ని తయారు చేసుకోవాలి అని, ఈ జెండా దిమ్మ కట్టడానికి సహకరించిన కమ్మిలి దంపతులు కమ్మిలి వెంకటేశ్వరావు మరియి సాహితి లకు, పెద్దలు కమ్మిలి బ్రహ్మయ్య కి అభినందనలు తెలిపారు అలాగే ఇంతటి బృహత్తరం మైన కార్యక్రమం చేసిన కృష్ణవరం జనసేన యువనాయకుడు వీరబత్తిన రాజేష్ లను అభినందించారు. సామాజిక విశ్లేషకుడు, విద్యావేత్త, వ్యాపారవేత్త కమ్మిలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ దిమ్మన నిర్మించడానికి మేము ఎంతో చేసామన్నారు. నాకు స్ఫూర్తి ఇచ్చిన నా సతీమణి సాహితీకి కృతజ్ఞతలు తెలియచేసు కుంటున్నాను .కృష్ణవరం జనసేన యువనాయకుడు వీరాబత్తిన రాజేష్ జనసేన జెండా దిమ్మ ను డిజైన్ చేసి, నిర్మించటం లో ఎంతోగానో కష్టపడ్డాడు అని అన్నారు. అలాగే మా అన్నయ్య కమ్మిలి బ్రహ్మయ్య కృషి ఎనలేనిది, ఆయన సహకారంతో కృష్ణవరం గ్రామంలో ఎన్నో కార్యక్రమం లు చేశాను అని అన్నారు జనసైనికుడురాజేష్ మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రోడ్డు లను, డ్రైనేజీ వ్యవస్థలను డిప్యూటీ పవన్ కళ్యాణ్ స్పందించి షార్ట్ టెండర్ పద్దతిలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నూతన ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కమ్మిలి బ్రహ్మయ్య, కమ్మిలి వెంకటేశ్వరరావు, సాహితి,జనసేన యువనాయకుడు వీరాబత్తిన రాజేష్, తెలుగు దేశం నాయకులు గరికముక్కు దావీదు, అడుసుమిల్లి అప్పారావు, అడుసుమిల్లి సుబ్బారావు, నువ్వుల దేవిడ్ యువ నాయకుడు సుకుమార్, కే వి వి సూర్యనారాయణ మూర్తి, మురారి, గోపి, సతీష్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళికి దిక్సూచి శ్రీకృష్ణ భగవానుడు..

● వారి ఉపదేశం మేరకు యాదవ సంఘీయుల ఐక్యతే కాక బి.సి.,పేదవారికి అండగా నిలుస్తున్నాం.

● అత్యంత వైభవపేతంగా జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ యాదవ్






**గుడివాడ, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సర్వ మానవాళికి దిక్సూచి చూపిన శ్రీకృష్ణ భగవానుడి మేరకు యాదవ సంఘీయుల ఐక్యతే కాక బిసి మరియు పేద వర్గాలకు అండగా నిలుస్తున్నామని, మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గుడివాడ యాదవ సంఘం అధ్యక్షులు డొక్కు రాంబాబు యాదవ్ మరియు వారి కమిటీ పర్యవేక్షణలో జరిగిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవపీతంగా జరిగాయి. సంఘ జెండాను కఠారి ఈశ్వర్ కుమార్ యాదవ్ సంఘీయులతో కలిసి ఎగరవేశారు. కోలాట నృత్యాలు, శక్తి వేషాలు, డీజే వాయిద్యాలు నడుమ గుడివాడ పట్టణ వీధుల్లో స్వామివారి నగరోత్సవ ఊరేగింపు జై శ్రీ కృష్ణ అంటూ.. శోబాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి గుడివాడ పట్టణ అధ్యక్షులు గొర్ల శ్రీను, వైసిపి యువజన జిల్లా అధ్యక్షులు మెరుగుమాల కాళీ యాదవ్, యాదవ,బి.సి., ఉపాధ్యాయ, సాంస్కృతిక సంఘాల ముఖ్య నాయకులు ఆర్.వి.ఎల్. నరసింహా రావు , జడ్పిటిసి గోళ్ళ రామకృష్ణ యాదవ్, సంఘం పెద్దలు లోయ వరాలు యాదవ్, కుంభం నాగమణి, తోట నాగరాజు యాదవ్, కందుల నాగరాజు యాదవ్, దారం వెంకటేశ్వరరావు (ఆంజనేయ రెస్టారెంట్), పల్లపోతు వెంకట నాగబాబు, జాజుల జోత్స్న (దండిగానిపూడి సర్పంచ్), లోయ ప్రసాద్ (కాంట్రాక్టర్) పల్లపోతు రమేష్, పులిపాక మోహన్ రావు , గొరిపర్తి నాగరాజు (తారకరామా) గొర్రెపర్తి నాగరాజు (ఫైనాన్సర్), డాక్టర్ డొక్కు హరీష్, క్రాంతి"శ్రీనివాస్ యాదవ్, బోయిన భిక్షుయాదవ్,మెరుగు మాల ఝాన్సీ యాదవ్, డాక్టర్ కర్రేటి శ్రీకృష్ణ యాదవ్,దిమ్మిటి శ్రీనివా సరావు (ఉపాధ్యాయులు), మాడపాటి వంశీకృష్ణ,పివి సత్యనారా యణ (ఉపాధ్యాయులు),నాగన బోయిన ఫణి కృష్ణ (ఉపాధ్యా యులు),నాలి రవి (వ్యాయామ ఉపాధ్యాయులు), గోవిందరాజులు, మెరుగు మాల కాళేశ్వరరావు, మాడపాటి రఘురాం, కర్రేటి అయ్యప్ప,మసి ముక్కు ఈశ్వర్, బొమ్మన బోయిన బాలాజీ,కర్రేటి యశ్వంత్, పుసునూరి రమేష్, ముక్క పాటి అజయ్ (న్యూస్ రీడర్), ,గొరిపర్తి దుర్గాప్రసాద్, యాదవ్.డిమిటి గోవిందరాజులు తదితర సంఘీయులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా ముఖ్య ప్రసాదం దాత మెరుగుమాల సతీష్, రామన పూడి యువత, మసి ముక్కు తులసి ఉన్నారు. గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగినట్లు సంఘ పెద్దలు తెలిపారు. ఏలూరు రోడ్డులోని శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో యాదవ సంఘం అధ్యక్షుడు డొక్కు రాంబాబు యాదవ్, సంఘ పెద్దలు "అందరి వాడు" ఆర్.వి.ఎల్ నరసింహారావు మరియు పలువురు యాదవ సంఘ నాయకులు మీడియాతో మాట్లాడారు.కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విశ్వ గురువైన వాసుదేవుడి నగరోత్సవ ఊరేగింపు వేలాదిమందితో ఎంతో ఘనంగా జరిగిందన్నారు. ఊరేగింపులో పాల్గొన్న యాదవ సంఘీయులు, భక్తులు, సహచర బీసీ సంఘీయులకు, తమను వెన్నుండి నడిపించిన మాజీ మంత్రి కఠారి ఈశ్వర్ కుమార్ కు వారు ధన్యవాదాలు తెలిపారు. శక్తి వేషాలు, కోలాట నృత్యాలు, విశేష సాంస్కృతి కార్యక్రమాల మధ్య రంగ రంగ వైభవంగా ఊరేగింపు జరగడానికి సహకరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము,గుడివాడ పోలీస్ శాఖ వారికి సంఘ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. కుల మతాలకతీతంగా వేడుకలు జరిగాయని, 5 వేల మందికి అన్న సమారాధన నిర్వహించినట్లు తెలిపారు. శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, దేవదేవుడి దీవెనలతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు ఆకాంక్షించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో గుడివాడ నియోజకవర్గం యాదవ సంఘం నాయకులు లోయ రాజేష్, మేరుగు మాల సతీష్, గోరిపర్తి మురళి, కొలుసు సతీష్, దిమ్మిటి హర్ష, కొలుసు శ్రీను.పెద్దిబోయిన వెంకటేశ్వరరావు,జోగా కిషోర్ , తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్. : పీఆర్‌జీఐ యోగేష్ బవేజా

● ప్రచురణకర్తల సమస్యలపై పీఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తలాప్' వర్క్‌షాప్ నిర్వహణ




**హైదరాబాద్, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ పి.ఐ.బి.అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) యోగేష్ బవేజా మాట్లాడుతూ ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. డిప్యూటీ ప్రెస్ రిజిస్టర్ అశుతోష్ మొహ్లే మాట్లాడుతూ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ గౌరవ శర్మ మాట్లాడుతూ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు గాయత్రి, శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**హైదరాబాద్, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజక వర్గం, గచ్చిబౌలి డివిజన్ , నేతాజీ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసిం సార్ గుల్మోహర్ పార్క్ అధ్యక్షులు, నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నేతృత్వంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు నరసింహా యాదవ్, రాయుడు యువజన సంఘం కార్యవర్గం కార్యకర్తలు మహిళా మణులు కాలనీ పెద్దలు అందరూ పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలతో పూల మాలలతో సత్కరించి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమరయోధులు గాంధీజీకి అండగా ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొని స్వాతంత్రం సంపాదించడం జరిగింది భారతదేశంలో మొట్టమొదట భారతీయ స్వాతంత్ర జండా ఎగరేసింది సుభాష్ చంద్రబోస్ ఒకప్పుడు గాంధీ గారితో పోటీపడి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో పట్టాభి సీతారామ రావు గారిని ఓడించి కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టడం జరిగింది కొన్ని కారణాలవల్ల నెహ్రూ మహాత్మా గాంధీ తో విభేదాలు ఏర్పడడంతో రాజీనామా చేసి ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొన్న ముఖ్యమని జర్మనీ జపాన్ విదేశాలను సందర్శించి ఆ క్రమంలో హిట్లర్ గారి నుండి కూడా స్వాతంత్ర సమరానికి మద్దతు పలకాలని యుద్ధ ఖైదీలుగా ఉన్న జపాన్లో జర్మనీలు భారతీయ సైనికులు నియకం చేసి ఆజాద్ హింద్ జై హింద్ అనే నినాదంతో మణిపూర్ లో జపాన్ సాయంతో భారతీయ స్వాతంత్ర జెండా ఎగరవేయడం కూడా జరిగింది. సుభాష్ చంద్రబోస్ యొక్క సేవలను ఆయనే త్యాగం పోరాటం చేసుకుంటూ ఒకవేళ బ్రతికి ఉండి భారతదేశానికి వస్తే ప్రధానమంత్రి అయ్యేవారు. అందరు జ్ఞాపక తెచ్చుకుంటూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు యువత కాలనీ పెద్దలు ముఖ్యంగా గుల్ మోర్ పార్క్ కాలనీ అధ్యక్షులు షేక్ కాసిం, భేరి రామచంద్ర యాదవ్, కె నరసింహా యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, కాలనీ ఉపాధ్యక్షుడు రాయుడు, బాలరాజ్ సాగర్, డీజే భువన్, లవణాచారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, మహిళా సోదరీమణులు మనీ మేఘాల,, కానీ పెద్దలు యువజన నాయకులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# విజయవాడలో మనవ్ కలంకారీ నూతన షోరూమ్ ప్రారంభోత్సవం..




**విజయవాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** హైదరాబాద్, మచిలీపట్నం లో మనవ్ కలంకారీ షోరూమ్ ను ఆదరించినట్లే విజయవాడ లో కూడా ఆదరించాలని చైర్మన్ నవీన్ కోరారు. తమ షో రూమ్ లో కలంకారి చీరలు, టాప్‌లు, లెగ్గిన్స్, స్టిచబుల్ బ్లౌజులు, బెడ్ షీట్స్, చందేరి, కోట, ఉప్పాడ, జార్జెట్ చీరలు వివిధ రకాల కలంకారి వస్త్రులు లభిస్తాయని చెప్పారు. ప్యూర్ ఆర్గానిక్ కలర్స్‌తో ప్రింటింగ్ చేసిన కలంకారీ డిజైన్లతో అందించడం తమ ప్రత్యేకత అని వెల్లడించారు. విజయవాడ పుష్ప హొటల్ సెంటర్‌లో, ఎంజే నాయుడు హాస్పిటల్ పక్కన నూతనంగా మనవ్ కలంకారీ షోరూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ షోరూమ్‌ను సంస్థ చైర్మన్ నవీన్, మనోజ్ఞ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నవీన్ మాట్లాడుతూ, తమకు హైదరాబాద్, మచిలీపట్నం లో బ్రాంచ్ లు ఉన్నాయని, ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో. అదే ఉత్సాహంతో విజయవాడలో మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించమని తెలిపారు. ఈ షోరూమ్‌లో టాప్‌లు, లెగ్గిన్స్, స్టిచబుల్ బ్లౌజులు, బెడ్ షీట్స్, చందేరి, కోట, ఉప్పాడ, జార్జెట్ చీరలు వివిధ రకాల వస్త్రులు , షర్ట్స్, స్టోల్స్ , చున్నీస్,దివాన్ సెట్స్ లభిస్తాయని చెప్పారు. ఇవన్నీ 100% ఆర్గానిక్ కలర్స్‌తో తయారవుతున్నాయని, బ్లాక్ ప్రింటింగ్ విధానంతో తయారు చేసినవేనని చెప్పారు. "23 పద్ధతుల్లో కలంకారి వస్త్రాలు తయారు అవుతాయని ,ఒక వస్త్రం పూర్తి అవడానికి 43 రోజుల వ్యవధి పడుతుందని వెల్లడించారు. కలంకారి శైలిని ప్రపంచ వ్యాప్తంగా అందించే లక్ష్యంతో మనవ్ కలంకారి అవుట్లెట్లు ప్రారంభించామని ప్రపంచంలోనే తొలి అవుట్ లెట్ ను తామే ప్రారంభించామని చెప్పారు. ఈ షోరూమ్ విజయవంతం కావాలని, ప్రజల మద్దతు అందించాలని నవీన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్స్ శ్యాం లాల్, శాంతి శ్రీ పాల్గొని మనవ్ కలంకారి షోరూమ్ ను ప్రారంభించారు.

# 'వ్యాన' ప్రత్యేక ఆభరణాలు ఆవిష్కరించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్



**కాకినాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మహిళల కొరకు సరికొత్త 'వ్యాన'ను ఆభరణాలు ఆవిష్కరించింది.కాకినాడ షోరూమ్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో హైదరాబాదీ మోడల్స్ పాల్గొని ఆవిష్కరించారు.రత్నాలు,18 మరియు 22 క్యారట్ల బంగారంతో 'వ్యాన'ను సుందరంగా రూపొందించారు. ట్రెండీగా, బోల్డ్ సులభంగా ధరించగలిగే ఫ్లూయిడ్, తేలికైన సిల్హౌట్లు ఈ సేకరణలో ఉన్నాయి.జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్లో సొగసైన 'వ్యాన' కలెక్షన్తో పాటు,అద్భుతమైన రత్నాలు ఆసికట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రదర్శిస్తుంది. ఈ ఫెస్టివల్లో భాగంగా, వినియోగదారులు అన్ని రకాల రత్నాలు, అస్కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు తగ్గింపును పొందవచ్చునని యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆపర్ సెప్టెంబర్ 7 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.కార్యక్రమంలో షోరూమ్ హెడ్ అఖిల్ ఎస్.నాయర్, సాయి శ్రీకాంత్, ఏఎస్ఎం ప్రసాద్, చిరంజీవి,రామకోటి, రాజేష్, మార్కెటింగ్ ఇంచార్జి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వీడని ముంపు.... అన్నదాతలు ఆందోళన

-నీరు కారుతున్న రైతన్నల ఆశలు..



**కోడూరు, ఆగష్టు 18 (వార్తాప్రభ) :** వర్షం కురిసి 6 రోజులు గడిచినా వరి పొలాలు ముంపు బారి నుంచి బయట పడలేదు. వాయుగుండం ప్రభావంతో సముద్రం ఎగతన్నడంతో డ్రెయిన్లలో మురుగు నీరు దిగువకు పారే పరిస్థితి తక్కువగా ఉంది. దీంతో వరి పొలాలు మునకలోనే ఉండి వరి దుబ్బులు కుళ్లి పోతున్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మరొక ప్రక్క వలకట్లు తీసి నట్లు తీసి రాత్రి సమయంలో వేస్తున్నారని సంగమేశ్వరం లాకుల వద్ద ఉన్న ఒక్క వల కట్టు పాట లక్షల్లో ఉంటుందని అందుకే వలకట్లు పాటదారులు రాత్రి సమయంలో వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కోడూరు మండలంలోని లింగారెడ్డిపాలెం, వి.కొత్తపాలెం, మాచవరం, చినగుడు మోటు, దింటిమెరక,కోడూరు గ్రామాల్లో వరిపొలాలు ఇంకా నీటిలోనే ఉండడంతో రైతన్నల ఆశలు నీరు కారి పోతున్నాయి. రత్నకోడు డ్రైన్ ప్రక్షాళనపనుల్లో, వలకట్ల తొలగింపు పనుల్లో నిర్లక్ష్యం, కారణంగానే నేడు తమకు ఈ పరిస్థితి ఎదురైందని రైతులు వాపోతున్నారు ముంపుకు గల ప్రధాన కారణాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కోరుచున్నారు.

# ఫోటోగ్రఫీ కళాత్మకమే కాక చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించే శక్తివంతమైన సాక్ష్యం

● 2025 ప్రపంచ గిరిజన దినోత్సవం - ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సెమినార్ లో ఆంధ్రప్రదేశ్ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ




**విజయవాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫిక్ అకాడమీ సహకారంతో "ప్రపంచ గిరిజన దినోత్సవం" మరియు "ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం 2025" వేడుకలు సోమవారం "బాలోత్సవ భవన్" లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఫోటో గ్రఫీ ఒక కళ మాత్రమే కాకుండా సమాజాన్ని, సంస్కృతిని, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించే శక్తివంతమైన మాధ్యమం. అదే విధంగా గిరిజన సంప్రదాయాలు, జీవన విధానం మన భారతీయ సంస్కృతికి మూలస్తంభం. ఈ రెండింటినీ కలిపి జరుపుకోవడం ఎంతో గౌరవకరమైన విషయనన్నారు. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునాదులు వేసిన నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితోనే ఈ రోజు పర్యాటక అభివృద్ధి సాధ్యమైంది. ఆయన తీసుకొచ్చిన పర్యాటక విధానం కారణంగా అనేక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారు. దీని వలన ఆంధ్రప్రదేశ్ టూరిజం కొత్త దిశలో అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రం గత ప్రభుత్వ అసమర్థ నిర్వాహకం కారణం గా పది లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయినా, వాటిని తీరుస్తూ, ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తూ దేశంలోనే విజయవంతమైన ముఖ్యమంత్రిగా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నిలిచారు. ఆయన దూరదృష్టి, ముందు చూపుతోనే ఆంధ్రప్రదేశ్ టూరిజం దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ , మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు పాల్గొన్నారు.కార్యక్రమ సభాధ్యక్షులుగా గోళ్ళ నారాయణరావు వ్యవహరించారు. సభా పరిచయం ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డా. కొంపల్లి సుందర్ చేశారు. అలాగే డిజిటల్ & ఫోటో జర్నలిజం డివిజన్ చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. అనేకమంది ఫోటోగ్రాఫర్లు, కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొనడంతో ఈ వేడుక ఘన విజయవంతమైంది.

# ఘనంగా రామనపూడి పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారం

● నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,ఆగష్టు 18 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలం రామన్నపూడి పిఎసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం సాయంత్రం గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముందుగా సొసైటీ చైర్మన్ గా సూరపనేని రామకృష్ణ (చిన్నబాబు) డైరెక్టర్లు తలారి రాజా రత్నం, మరదల కృష్ణలు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. రైతాంగ బలోపేతానికి సహకార సంఘాలు చేయూతనివ్వాలని, కూటమి ఆకాంక్షలకు అనుగుణంగా రైతాంగ అభ్యున్నతిలో సహకార సంఘాలు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు. అనంతరం చైర్మన్ సూరపనేని రామకృష్ణ (చిన్నబాబు) డైరెక్టర్లు తలారి రాజా రత్నం, మరదల కృష్ణలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, కూటమి నాయకులు జగన్మోహన్రావు, బసవయ్య, కుటుంబరావు, గురుపత్తి సుబ్బారావు, రేమల్లి రజనీకాంత్, ఇంటూరి గజేంద్ర, సొంటి నాగేశ్వరరావు, వంశీకృష్ణ, రంజిత్ కుమార్, సురగని సూరిబాబు, కొడాలి రామరాజు, అట్లూరి స్వరూప్, గోవాడ శివ.. రామనపూడి గ్రామ టిడిపి నాయకులు కొరకుల నాగరాజు, బట్రాజు అశోక్, నెలపాల వంశీ, మసిముక్కు గోపాలకృష్ణ, బట్రాజ నాగరాజు, నాగరాజు, బట్రాజు వెంకట జగన్ మోహన్ రావు, గుడపాటి రవిబాబు, మసిముక్కు వెంకట కృష్ణారావు, గూడపాటి సారథి, మసిముక్కు పండు, పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188